http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

శనివారం 30 నవంబర్ 2024

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad



## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828





## ఎన్నికల ఫలితాలు ఓ సవాల్

- ఐక్యంగా పార్టీని బలోపేతం చేయాలి: ఖర్గే దిశానిర్దేశం
- పార్టీ బలంగా ఉంటేనే వ్యక్తులు బలంగా ఉంటారు
- సంస్థాగతంగా కింది స్థాయి నుంచి పార్టీని బలపోతం చేయాలి
- జాతీయ సమస్యలే కాకుండా, రాష్ట్ర స్థాయి సమస్యలను కూడా ఎజెండా తీసుకుని పార్టీ పోరాటం సాగించాలి
- ఎన్నికలకు ఏడాదికి ముందే సన్నాహాలు చేసుకోవాలి
- విజయాలకు నూతన పద్ధతులను అవలంభించాలి

## అత్యంత నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లలో

# తొలి ప్రాధాన్యం

- ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్‌లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని
- దివ్యాంగులు, వ్యవసాయ కూలీలు, సాగుభూమిలేని వారు, పారిశుద్ధ్య కార్మికులు.. ఇలా ప్రాధాన్యక్రమం ఎంచుకోవాలి
- తొలి దశలో సొంత స్థలాలున్న వారికే ప్రాధాన్యమిస్తున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలి



నిజామాబాద్

ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అత్యంత నిరుపేదలకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. దివ్యాంగులు, వ్యవసాయ కూలీలు, సాగుభూమిలేని వారు, పారిశుద్ధ్య కార్మికులు.. ఇలా ప్రాధాన్యక్రమం ఎంచుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లపై తన నివాసంలో సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. తొలి దశలో సొంత స్థలాలున్న వారికే ప్రాధాన్యమిస్తున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ విషయంలో గ్రామ కార్యదర్శితో పాటు మండల స్థాయి అధికారులను బాధ్యులను చేయడంతో పాటు అవసరమైన సాంకేతికతను వినియోగించుకోవాలని అధికారులను ఆదేశించారు. - మిగతా3లో



# సంక్రాంతికి రైతు భరోసా

- రైతు భరోసాపై మంత్రి కోమటిరెడ్డి కీలక ప్రకటన
- కేసీఆర్ 10 ఏళ్లలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదలకి ఇవ్వలేదు
- వచ్చే నెలలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభిస్తాం
- వచ్చే మూడేళ్లలో ప్రతీ ఊరికి బీటీ రోడ్
- మండలం నుంచి జిల్లా కేంద్రానికి రహదారి విస్తరణ చేస్తామని వెల్లడి

నిజామాబాద్

రైతులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న రైతు భరోసాపై మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కీలక ప్రకటన చేశారు. నిజామాబాద్ సమీపంలోని రాంరెడ్డి గార్డెన్‌లో ఈరోజు (శుక్రవారం) నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ... సంక్రాంతికి ఎకరాకు 7 వేల చొప్పున రైతు భరోసా - మిగతా3లో

## గ్రామ స్థాయి నాయకుల కృషి ఫలితమే



- నేడు రాష్ట్రము లో కాంగ్రెస్ ప్రభుత్వం
- టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ. మహేష్ కుమార్ గౌడ్
- అనుబంధ సంఘాల చైర్మన్ లలో చాలా మంది కార్పొరేషన్ చైర్మన్ లుగా చేసాము
- సేవాదల్, ఆర్.జి.పీఆర్.ఎస్ లు రాహుల్ గాంధీకి చాలా ఇష్టం
- ఇది రాజీవ్ గాంధీకి గ్రామ పంచాయతీలు అంటే ఇష్టం..

## సంక్షేమ హాస్టళ్లను గత ప్రభుత్వం పట్టించుకోలేదు

- గురుకులాల్లో కుట్రల వెనుక ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హస్తం ఉందని ఆరోపణ
- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, కేటీఆర్‌పై కొండా సురేఖ సంచలన ఆరోపణలు
- గతంలో గురుకులాల కార్యదర్శిగా పని చేశారన్న కొండా సురేఖ
- ఏదో తప్పు చేసినందువల్లే పదేపదే జైలుకు పోతానని కేటీఆర్ అంటున్నాడని వ్యాఖ్య



## లగచర్ల భూసేకరణ రద్దు




- తెలంగాణ సర్కార్ సంచలన నిర్ణయం..
- భూ సేకరణ చట్టం 2013లోని సెక్షన్ 93 ప్రకారం ఉపసంహరించుకున్నట్టు నోటిఫికేషన్ విడుదల
- గ్రామాలలో ప్రజల అభిప్రాయ సేకరణ తర్వాత భూసేకరణ రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రకటన

హైదరాబాద్

రేవంత్ సర్కార్ సంచలన నిర్ణయం తీసుకుంది. లగచర్ల భూసేకరణ రద్దు చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. వికారాబాద్ జిల్లా లగచర్ల భూ వివాదంలో గిరిజనుల ఆందోళనకు ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ఈ మేరకు భూసేకరణ రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఫార్మా విలేజ్ కోసం దుద్యాల మండలం లగచర్లలో భూసేకరణను నిలిపివేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన విడుదల చేసింది. భూ సేకరణ చట్టం 2013లోని సెక్షన్ 93 ప్రకారం ఉపసంహరించుకున్నట్టు నోటిఫికేషన్ విడుదల చేసింది. గ్రామాలలో ప్రజల అభిప్రాయ సేకరణ తర్వాత భూసేకరణ రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రకటన చేశారు. ఆయా గ్రామాల ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో రేవంత్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అసలేం జరిగిందంటే.. లగచర్లలో ఫార్మా విలేజ్ ఏర్పాటును - మిగతా3లో



## 'ఆప్'తో పొత్తుకు నో

- ఒంటరి పోరుకు కాంగ్రెస్ నిర్ణయం
- ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ
- ఏ పార్టీతోనూ పొత్తులుండవని స్పష్టం
- ఎన్నికల అనంతరమే ముఖ్యమంత్రి ఎవరనే దానిపై కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీ నిర్ణయం

# ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లేకి బుద్ధితో వ్యవహరిస్తోంది



- తెలంగాణ జాతి వ్యథను రేపటి తరానికి నరనరాన ఎక్కించాలి
- ప్రతి జాతి తన ఘనమైన వైభవాన్ని పోరాటాలను, త్యాగాలను, విజయాలను కథగానో పాటల రూపంలోనూ నిత్యం తెలియజేస్తూనే ఉంటేనే తర్వాతి తరాలకు తెలుస్తోంది
- పోరాటాల గొప్పతనాన్ని చెప్పుకునే ప్రయత్నం చేస్తుంది
- కాంగ్రెస్ ప్రభుత్వానిది లేకి బుద్ధి.. నిప్పులు చెరిగిన కేటీఆర్
- బంజారా ఆడబిడ్డలు తమ వేషధారణలో సంప్రదాయంగా దీక్షా దివస్‌లో పాల్గొనడానికి వస్తుంటే క్యాన్సర్ హాస్పిటల్ నుంచి ఇక్కడి వరకు వీధి దీపాలు ఆర్పేశారు.

హైదరాబాద్

మన కథను, తెలంగాణ జాతి వ్యథను రేపటి తరానికి నరనరాన ఎక్కించాల్సిన బాధ్యత మనందరిపై ఉన్నది అని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. లేకపోతే మళ్లీ మన తెలంగాణ జాతి పరాయి దండయాత్రలో ఓడిపోయే ప్రమాదం ఉన్నది. అది కాంగ్రెస్ ప్రభుత్వం దాడి రూపంలో కనబడుతుంది మనకు అని కేటీఆర్ తెలిపారు. దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ప్రసంగించారు. ప్రతి జాతి తన ఘనమైన వైభవాన్ని పోరాటాలను, త్యాగాలను, విజయాలను కథగానో పాటల రూపంలోనూ నిత్యం తెలియజేస్తూనే ఉంటేనే తర్వాతి తరాలకు తెలుస్తోంది. వీరులను, వీరగాథలను, వీరోచిత యుద్ధాలను నిత్యం స్మరించుకుంటూ ప్రతి జాతి, ప్రతి దేశం తన ఉనికిని, అస్తిత్వాన్ని కాపాడుకోవడానికి ఉడుకు నెత్తురున్న యువతకు ఆ పౌరుషాన్ని నూరిపోసే ప్రయత్నం చేస్తోంది. పోరాటాల గొప్పతనాన్ని చెప్పుకునే ప్రయత్నం చేస్తుంది. రామాయణం, మహాభారత ఇతిహాసాలను పద్యాలుగా, నాటకాలుగా, గ్రంథాలుగా ప్రతి తరాన్ని చేరి భారత జాతిని ఐక్యంగా నిలబెట్టాయి. అదే మాదిరిగా తెలంగాణ జన సంప్రదాయంలో ఒగ్గు కథలు, బుర్ర కథలు, యక్షగానాలు, బతుకమ్మ పాటలు, - మిగతా3లో

# బంగ్లాలో హిందువులపై ఆగని దాడులు



**ఢాకా :** బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్య ప్రభుత్వం కూలిపోయిన తర్వాత ఆ దేశంలో హిందువుల పై దాడులు కొనసాగుతున్నాయి. షేక్ హసీనాపై నిరసనలో భాగంగా అక్కడి హిందువులపై దుండగులు దాడిచేశారు. షేక్ హసీనా దేశం విడిచి వెళ్లిన తర్వాత కూడా దాడులు కొనసాగాయి. ఇక ఇప్పుడు ఇస్కార్‌పై నిసేధం విధించే కుట్ర జరుగుతోంది. బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు ఆగడం లేదు. ప్రజాస్వామ్య ప్రభుత్వం కూలిన తర్వాత ఏర్పడిన తాత్కాలిక ప్రభుత్వ పాలనలో హిందువులకు రక్షణ కరువైంది. తరచూ దుండగులు మైనారిటీలు అయిన హిందువులను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నారు. తాజాగా బంగాదేశ్‌లో ఇస్కాన్‌కు చెందిన చిన్మయ కృష్ణదాస్‌ను అరెస్టు చేశారు. బంగ్లాదేశ్ జెండాను అవమానించారనే ఆరోపణలతో ఢాకా విమానాశ్రయంలో అరెస్టు చేశారు. దీనిపై హిందువులు భారీగా నిరసన తెలిపారు. ఈ క్రమంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇస్కాన్‌ను నిషేధించాలని బంగ్లాదేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఇస్కాన్ అసాంఘిక చర్యలకు పాల్పడుతోందని పిటిషన్‌లో పేర్కొన్నారు. విచారణ జరిపిన కోర్టు శాంతిభద్రతలపై నివేదిక ఇవ్వాలని కోరింది. ఉద్రిక్తతలు పెరగకుండా చూడాలని ఆదేశించింది. నెల క్రితం చిన్మయ్ కృష్ణదాస్ ఓ ర్యాలీలో బంగ్లాదేశ్ జెండాను అవమానించేలా వ్యాఖ్యలు చేశారని ఆరోపణలు వచ్చాయి. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదులు కూడా అందాయి. దీంతో కృష్ణదాస్‌ను ఢాకా విమానాశ్రయంలోనే పోలీసులు అరెస్టు చేశారు. ఇప్పటికే ఆ దేశంలో మైనారిటీలపై దాడులు ఆగడం లేదు. తాజాగా ఇస్కార్ ప్రతినిధి చిన్మయ్ కృష్ణదాస్ అరెస్టుపై భారత్ ఆందోళన వ్యక్తం చేసింది. చిన్మయ్ కృష్ణదాస్ బంగాలదేశ్‌లోని ఇస్కాన్‌తోపాటు హిందువులకు ముఖ్యమైన వ్యక్తిగా మారారు. ఆదేశంలో ఇస్కాన్ సంస్థ గురించి ప్రచారం చేశాడు. బంగ్లాదేశ్‌లో హిందువుల జనాభా తగ్గుతున్న సమయంలో హిందువుల గురించి హిందూ ధర్మం గురించి అవగాహన కల్పించేలా ఇస్కాన్ కృషి చేస్తోంది. ఇవీ తాత్కాలిక ప్రధాని మహ్మద్ యూనిస్‌కు నచ్చడం లేదు. దీంతో ఆయన ఇస్కాన్‌ను లక్ష్యంగా చేసుకున్నారు. దీనిని నిషేధించాలని భావిస్తున్నారు. ఇస్కాన్ అనేది శ్రీకృష్ణుడి గురించి ప్రజలకు అవగాహన కల్పించే సంస్థ. భగవద్గీత సందేశాన్ని ఇంటింటికీ తీసుకెళ్లేందుకు కృషి చేస్తోంది. స్వామి శ్రీల ప్రభుపాద ఈ ఇస్కాన్ సంస్థను 1966 జూలై 11న స్థాపించారు. ఈ ఇస్కాన్‌ను ప్రపంచ వ్యాప్తంగా 10 లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. ఇది హరేకృష్ణ హరేరామ ఆలయంగా సాధారణ ప్రజల్లో గుర్తింపు పొందింది. ఇస్కాన్ ఆలయాలో భారత్‌తోపాటు అమెరికా, రష్యా, బ్రిటన్, పాకిస్తాన్‌లో కూడా ఉన్నాయి. ప్రపంచ వ్యాప్తంగా 108 ఆలయాలు ఉన్నాయి. బంగ్లాదేశ్‌లోని ఢాకా, రాజ్‌షాహి, చిట్టగాంగ్, సిల్మెట్, రంగ్‌పూర్, ఖుల్నా, బరిషల్, మైమెన్‌సింగ్‌లలో ఇస్కాన్ ఆలయాలు ఉన్నాయి.

## చేతులారా చేసుకున్న ఉద్ధవ్ ధాక్రే

# పనిచేయని సెంటిమెంట్

**సిద్ధాంతాలు గాలికి వదిలేసిన శివసేనాని**



**ముంబై :** ఉద్ధవ్ ఠాక్రేకు అసెంబ్లీ ఎన్నికల్లో తగిలిన ఎదురుదెబ్బ నిస్సందేహంగా జీర్ణించుకోవడం కష్టమే. అయితే నిలబడి కలబడుతూ భవిష్యత్తులో అధికారానికి తిరిగొస్తారా అన్నదే ఇప్పుడు క్లిష్టమైన మారింది. ముఖ్యమంత్రి పదవిపై వ్యామోహం ఉద్ధవ్ ఠాక్రే వర్తమానాన్ని అగ్యమగోచరంగా మార్చింది. ఉద్ధవ్ రాజకీయ గమనంలో ఎన్ని ఒడిదుడుకులు, తిరుగుబాట్లను ఎదుర్కొన్నా మళ్లీ నిలదొక్కుకున్నారు. కానీ 2019లో సైద్ధాంతికంగా బద్ధశత్రువులైన కాంగ్రెస్, ఎన్సీపీలతో జట్టు కట్టడం ఉద్ధవ్‌ను మెజారిటీ హిందువులకు దూరం చేసింది. హిందూ హృదయ సామ్రాట్‌గా జనం చేత పిలిపించుకున్న బాలా సాహెబ్ ఠాక్రే (బాల్ ఠాక్రే) నెలకొల్పిన శివసేన' అతివాద హిందూ రాజకీయ పార్టీ అనడంలో సందేహం లేదు. హిందూత్వ భావజాలంతో రాజకీయాలు చేస్తున్న భారతీయ జనతా పార్టీ ని మించి హిందూత్వ వాదాన్ని శివసేన ప్రదర్శించేది. భావసారూప్యత కారణంగా ఈ రెండు పార్టీలు కలిసి అనేక సంవత్సరాలుగా ప్రయాణం సాగించగలిగాయి. కానీ ఉద్ధవ్ ఠాక్రే సెక్యులర్ ముగుసు తొడిగి మైనారిటీ మెప్పు పొందే రాజకీయ వైఖరిని ప్రదర్శించే కాంగ్రెస్, ఎన్సీపీలతో జట్టుకట్టడం తన రాజకీయ ప్రయాణానికి చరమగీతం పాడినట్టయింది. బాల్ ఠాక్రే హయాంలో మిలిటెంట్ హిందూత్వ పోరాట వైఖరి నుంచి సెక్యులర్ జోన్లోకి అడుగుపెట్టడం ఆ పార్టీ శ్రేణుల్ని జీర్ణించుకోలేకుండా చేసింది. అదే ఏక్‌నాథ్ షిండే తిరుగుబాటుకు పూర్తి మద్ధతు లభించేలా చేసింది. నిజానికి 2019లోనే ప్రజాతీర్పు భారతీయ జనతా పార్టీ , శివసేనకూటమికి విజయాన్ని అందించింది. ఈ ఎన్నికల్లో 152 స్థానాల్లో పోటీ చేసిన బీజేపీ 105 గెలుచుకుంది. 124 స్థానాల్లో పోటీ చేసిన శివసేన కేవలం 56 సీట్లను మాత్రమే గెలుచుకోగలిగింది. ఎక్కడైనా ఎక్కువ సీట్లు గెలుచుకున్న పార్టీకే ముఖ్యమంత్రి పదవి వరిస్తుంది. కానీ అందుకు భిన్నంగా నాటి శివసేన అధినేత ఉద్ధవ్ ఠాక్రే సీఎం పదవి తనకే ఇవ్వాలని పేచీ పెట్టారు. ఈ పేచీని కాంగ్రెస్, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ లు తమకు అనుకూలంగా మార్చుకుని, ఆ సీఎం పదవి తామే ఇస్తామని, తమతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ఉద్ధవ్ ఠాక్రేకు ఆశజూపాయి. తనకు ముఖ్యమంత్రి పదవే ముఖ్యం తప్ప పార్టీ సిద్ధాంతంతో పనేముంది అన్న చందంగా.. సైద్ధాంతికంగా పూర్తి భిన్న ధృవాలుగా ఉన్న పార్టీలతో ఉద్ధవ్ ఠాక్రే కలిసి 'మహా వికాస్ అఘాడీ' కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. మిత్రద్రోహానికి పాల్పడ్డ శివసేనకు బుద్ధి చెప్పాలనుకున్నారో.. లేక ఆర్థిక రాజధాని ముంబైపై పట్టుకోసమో.. మొత్తానికి బీజేపీ చేపట్టిన ఆపరేషన్‌తో శివసేన నిట్టనిలువుగా చీలిపోయింది. ఏకంగా 40 మంది ఎమ్మెల్యేలను చీల్చుకుని బయటికొచ్చిన ఏక్‌నాథ్ షిండేకు ముఖ్యమంత్రి పదవిని కట్టబెట్టిన కమలనాథులు.. ఆ తర్వాత ఎన్సీపీని సైతం చీల్చి అజిత్ పవార్‌కు ఉప ముఖ్యమంత్రి పదవినిచ్చి తమ సంకీర్ణ సర్కారును పటిష్ఠం చేసుకున్నారు. ఇదంతా అందరికీ తెలిసిన కథే. ఈ కథలో అసెంబ్లీ ఎన్నికలు ఊహించని మలుపులు తీసుకొచ్చాయి. ఎన్నికల ఫలితాల ముందు వరకు, మహా వికాస్ అఘాడి మెజారిటీ సాధిస్తే ముఖ్యమంత్రి పదవి తమకే దక్కాలంటూ శివసేన (ఉద్ధవ్ ఠాక్రే వర్గం), కాంగ్రెస్ నాయకులు బహిరంగంగా చర్చించుకున్నారు. వారొకటి తలిస్తే విధి మరొకటి తలచింది అన్నట్టుగా.. ముఖ్యమంత్రి పదవి కాదుకదా.. కనీసం అసెంబ్లీలో ప్రతిపక్ష నాయకుడి హోదా సైతం దక్కని స్థితి నెలకొంది. ప్రతిపక్ష హోదాకు అవసరమైన కనీస సంఖ్య 29కి అఘాడీ కూటమిలో ఏ ఒక్క పార్టీ చేరుకోలేకపోయింది. గుడ్డిలో మెల్ల నయం అన్న చందంగా ఆ కూటమిలో పెద్దన్న పాత్ర పోషిస్తుందనుకున్న కాంగ్రెస్ కంటే శివసేన (ఉద్ధవ్ ఠాక్రే) వర్గమే 20 స్థానాలు సాధించి పెద్ద పార్టీగా నిలిచింది. ఉద్ధవ్ రాజకీయ ప్రయాణం 2003లో శివసేన నాయకత్వాన్ని స్వీకరించినప్పటి నుంచి సంక్షోభాలను, సవాళ్లను ఎదుర్కొంటూ ముందుకు సాగింది. ఆయన నాయకత్వాన్ని సవాల్ చేస్తూ తిరుగుబాట్లను సైతం ఎదుర్కొన్నారు. 2009లో రాజ్ ఠాక్రే విభేధించి 'మహారాష్ట్ర నవనిర్మాణ్ సేన' పేరుతో వేరు కుంపటి పెట్టుకున్నారు. ఆ పార్టీ శివసేనకు ముప్పుగా మారి 'కొత్త శివసేన'గా చలామణి అయింది. ఆ తర్వాత నారాయణ్ రాణే కూడా తిరుగుబాటు చేశారు. అయినా సరే నిలదొక్కుకున్న ఉద్ధవ్ ఠాక్రే.. 2022లో ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలో జరిగిన తిరుగుబాటుతో పార్టీ అసలు పేరు, ఎన్నికల గుర్తును కోల్పోవాల్సి వచ్చింది. అయినా సరే.. లోక్‌సభ ఎన్నికల్లో మంచి పనితీరు కనబర్చిన ఉద్ధవ్ ఠాక్రేకు.. అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన ఘోర పరాజయం పార్టీ ఉనికికే ప్రమాదం తెచ్చిపెట్టింది. ఏక్‌నాథ్ షిండే పార్టీని చీల్చి బీజేపీతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడాన్ని తనకు జరిగిన వెన్నుపోటుగా పేర్కొన్న ఉద్ధవ్ ఠాక్రే.. అదే అంశాన్ని పదే పదే ప్రస్తావిస్తూ ప్రజల్లో సానుభూతి పొందే ప్రయత్నం చేశారు. అలాగే తనకు ద్రోహం చేసిన ఏక్‌నాథ్ షిండేను, ఆయన వర్గం నేతలను దేశద్రోహులుగా చిత్రీకరించే ప్రయత్నం చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో సానుభూతి అస్త్రం కొంతమేర పనిచేసినా.. పదే పదే అదే అంశం ఆధారంగా ఓట్లు పొందడం సాధ్యం కాదని అసెంబ్లీ ఎన్నికలు నిరూపించాయి. షిండే సర్కారు మహారాష్ట్ర కంటే గుజరాత్‌కే (మోదీ–షా) ఎక్కువ అనుకూలం అంటూ చేసిన విమర్శల్ని సైతం ప్రజలు పెద్దగా పట్టించుకోలేదు. తాజా ఎన్నికల్లో ఓటమి తర్వాత తన విధేయులను నిలబెట్టుకోవడం ఉద్ధవ్‌కు మరో సవాలుగా మారింది. రాజకీయ నాయకులు సహజంగానే మంచి అవకాశాలు ఉన్న వర్గాల వైపు ఆకర్షితులవుతారు. పైగా వారు ఏ భావజాలాన్ని ఇష్టపడి వచ్చారో ఆ భావజాలం పార్టీలో కొరవడినప్పుడు, తమకు నచ్చిన భావజాలం కల్గిన ఇతర పార్టీల్లోకి ఫిరాయించేందుకే ఆసక్తి చూపుతారు. ఇప్పుడు శివసేన (ఉద్ధవ్ ఠాక్రే) పార్టీ తరఫున గెలిచిన 20 మందిని కాపాడుకోవడంతో పాటు పార్టీ శ్రేణుల్లో ఈ పరాజయభారాన్ని మర్చిపోయేలా రాజకీయ పోరాటాలకు సిద్ధం చేయాల్సిన అవసరం ఉంది.

## అరేబియా సముద్ర జలాల్లో 500 కిలోల డ్రగ్స్ స్వాధీనం

అరేబియా సముద్ర జలాల్లో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. భారత్ – శ్రీలంక నౌకాదళాలు సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్‌లో రెండు పడవల్లో అక్రమంగా తరలిస్తున్న 500 కిలోల డ్రగ్స్‌ను అధికారులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. శ్రీలంక జెండాతో కూడిన రెండు ఫిషింగ్ బోట్లలో అక్రమంగా తరలిస్తున్న డ్రగ్స్‌ను సీజ్ చేసినట్లు ఇండియన్ నేవీ తెలిపింది. నవంబర్ 24, 25 తేదీల్లో నిర్వహించిన ఆపరేషన్‌లో 500 కిలోల క్రిస్టల్ మెత్ ను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించింది. ఈ బోట్లను గుర్తించేందుకు విస్తృత ఏరియల్ సెర్చ్ నిర్వహించినట్లు పేర్కొంది. డ్రగ్స్ అక్రమ రవాణా చేస్తున్న రెండు బోట్లను, అందులోని సిబ్బందితో పాటు సీజ్ చేసిన డ్రగ్స్‌ను శ్రీలంకకు అప్పగించినట్లు వెల్లడించింది.

## ప్రభుత్వ ఏర్పాటుపై సానుకూల చర్చలు..



మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెల్లడై వారం రోజులు గడుస్తున్నా.. ఇప్పటి వరకూ సీఎం ఎవరన్న సందిగ్ధం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో ఒకటి లేదా రెండు రోజుల్లో దీనిపై ప్రకటన వస్తుందని ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే తాజాగా వెల్లడించారు. ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, శివసేన (ఏక్ నాథ్ షిండే), నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ)లతో కూడిన మహాయుతి కూటమికి మెజారిటీ వచ్చినా సీఎం ఎవరన్న సంగతి తేలలేదు. సీఎం అభ్యర్థి ఖరారు విషయమై గురువారం దేశ రాజధానిలో బీజేపీ సారధ్యంలోని ఎన్డీఏ మిత్రపక్షాల భేటీ జరిగింది. ఈ భేటీ అనంతరం షిండే మీడియాతో మాట్లాడారు. మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటుపై కేంద్ర మంత్రులు అమిత్ షా, జేపీ నడ్డాతో సానుకూల చర్చలు జరిగినట్లు తెలిపారు. సీఎం పదవిపై ఒకటి లేదా రెండు రోజుల్లో నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు. ఈ అంశంపై ముంబైలో మరోసారి చర్చించిన అనంతరం నిర్ణయం ప్రకటించనున్నట్లు తెలిపారు. మిత్రపక్షాల మధ్య మంచి సమన్వయం ఉందన్నారు. త్వరలోనే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. కాగా, ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి భారీ విజయాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే. కూటమిలోని బీజేపీకి 132 సీట్లు, షిండే సేనకు 57, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి 41 సీట్లు దక్కాయి. ఈ నేపథ్యంలో అత్యధిక సీట్లు సాధించిన బీజేపీనే ఈసారి సీఎం పదవి చేపట్టబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం డిప్యూటీ సీఎంగా ఉన్న బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీసే మహా తదుపరి ముఖ్యమంత్రి కావడం దాదాపు ఖాయమైనట్లు సమాచారం. ఇప్పటికే బీజేపీ అధిష్ఠానం ఈ మేరకు ఆపద్ధర్మ ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేతో పాటు ఎన్డీఏ పక్షాలకు స్పష్టతనిచ్చినట్టు తెలుస్తున్నది. ఇక ముఖ్యమంత్రితోపాటు సగానికిపైగా మంత్రి పదవులను బీజేపీ తన వద్దే ఉంచుకోనున్నట్లు తెలిసింది. మహారాష్ట్రలో సీఎంతో సహా అత్యధికంగా 43 మంది మంత్రులను నియమించుకునే వీలుంటుంది. ఇందులో షిండే నేతృత్వంలోని శివసేనకు 12, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి 9 మంత్రి పదవులు ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. ఇందులో షిండే వర్గానికి మూడు కీలక మంత్రిత్వ శాఖలు దక్కే అవకాశం ఉన్నట్లు తెలిసింది. పట్టణాభివృద్ధి, పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్, జలవనరులు లభించే అవకాశం ఉందని సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంది.

## శబరిమల అయ్యప్ప మెట్లపై ఫోటో దిగిన 23 మంది పోలీసులకు శిక్ష ఏంటో తెలుసా?



**తిరువనంతపురం:** శబరిమల అయ్యప్ప స్వామి ఆలయంలో ఉన్న పవిత్రమైన 18 మెట్లపై 23 మంది పోలీసులు గ్రూప్ ఫోటో దిగిన ఘటనలో ప్రభుత్వం క్రమశిక్షణా చర్యలు తీసుకున్నది. ఆ పోలీసులు తక్షణమే సత్ప్రవర్తన కోసం కఠినమైన శిక్షణ తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఎస్ఏపీ క్యాంప్‌కు చెందిన పోలీసు ఆఫీసర్లు.. ఇప్పుడు కన్నూర్‌లోని కేఏపీ–4 క్యాంపునకు రిపోర్టు చేయాల్సి ఉంటుంది. ఆ క్యాంపులో సత్ప్రవర్తన పొందేలా పోలీసులకు కఠిన శిక్షణ ఇవ్వనున్నారు. ఏడీజీపీ ఎస్ శ్రీజిత్ ఆదేశాల మేరకు శిక్షణ కొనసాగనున్నది. క్రమశిక్షణ చర్యల గురించి హైకోర్టుకు తెలియజేశారు. అయ్యప్ప సన్నిధానంలో మెట్లపై నిలుచుని ఫోటో దిగిన పోలీసులు తమ వెనుక భాగాన్ని దేవుడి వైపు ఉంచారు. దీని పట్ల వివాదం చెలరేగింది. సోషల్ మీడియాలో తీవ్ర స్థాయిలో విమర్శలు రావడంతో.. 23 మంది ఆఫీసర్లను శిక్షణ కోసం వెనక్కి రప్పించారు. సన్నిధానం స్పెషల్ ఆఫీసర్ నుంచి కూడాఏడీజీపీ రిపోర్టును కోరారు. 18 మెట్లపై పోలీసులు ఫోటోషూట్ చేయడాన్ని విశ్వ హిందూ పరిషత్ విమర్శించింది. అయ్యప్ప భక్తులు ఎవ్వరూ దేవుడికి వెన్ను చూపించరని పేర్కొన్నది. ఆలయ పవిత్రతను పోలీసులు దెబ్బతీసినట్లు వీహెచ్‌పీ ఆరోపించింది.

## ఎన్నికల ఫలితాలు ఓ సవాల్




**న్యూఢిల్లీ:** లోక్‌సభ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించినప్పటికీ ఆ తర్వాత జరిగిన మూడు రాష్ట్రాల ఎన్నికల్లో ఆశించిన స్థాయిలో 'ఇండియా' కూటమి ఫలితాలు సాధించలేకపోవడం, భవిష్యత్ కార్యాచరణపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమీక్షించింది. నాలుగు రాష్ట్రాల్లో రెండు రాష్ట్రాల్లో ఇండియా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటికీ, ఆశించిన స్థాయిలో ఫలితాలు రాకపోవడం పార్టీకి ఒక సవాలని శుక్రవారంనాడిక్కడ జరిగిన సీడీబ్ల్యూసీ సమావేశంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే అన్నారు. ఎన్నికల ఫలితాల నుంచి తక్షణమే గుణపాఠం నేర్చుకోవాలని, పార్టీ బలహీనతలను సరిదిద్దుకోవాలని దిశానిర్దేశం చేశారు. వయనాడ్ లోక్‌సభ నుంచి విజయం సాధించిన ప్రియాంక గాంధీ, నాందేడు ఎంపీ రవీంద్ర వసంతరావు చహన్‌కు సీడబ్ల్యూసీ అభినందలు తెలిపింది. ఎన్నికల్లో ఐక్యంగా ఉంటేనే పార్టీ విజయాలను సాధిస్తుందని, పార్టీ బలంగా ఉంటేనే వ్యక్తులు బలంగా ఉంటారని ఖర్గే ఈ సందర్భంగా అన్నారు. సంస్థాగతంగా కింది స్థాయి నుంచి పార్టీని బలపోతంచేయాలని ఆయన అన్నారు. జాతీయ సమస్యలే కాకుండా, రాష్ట్ర స్థాయి సమస్యలను కూడా ఎజెండా తీసుకుని పార్టీ పోరాటం సాగించాలని అన్నారు. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ఆర్థిక అసమానతలు అనే సమస్యలు ఉన్నాయని, కులగణన కూడా ఒక ముఖ్యమైన అంశమని అన్నారు. ఎన్నికలకు ఏడాదికి ముందే సన్నాహాలు చేసుకోవాలని, విజయాలకు నూతన పద్ధతులను అవలభించాయని ఖర్గే దిశానిర్దేశం చేశారు. రాజ్యాంగాన్ని అమలు చేసిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుందని ఆయన అన్నారు. సామాన్య ప్రజలకు రాజ్యాంగం ద్వారా హక్కులు కల్పించినది కాంగ్రెస్ మాత్రమేనని చెప్పారు. ఎన్నికల ప్రక్రియల ఈవీఎంల తీరు అనుమానాస్పదంగా ఉందని ఆయన పునరుద్ఘాటించారు. సీడబ్ల్యూసీ సమావేశంలో పార్టీ అగ్రనాయకులు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు పి.చిదంబరం, అభిషేక్ మను సింఘ్వి, దిగ్విజయ్ సింగ్, సచిన్ పైలట్, డీకే శివకుమార్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

## 'ఆప్'తో పొత్తుకు నో



**న్యూఢిల్లీ:** త్వరలో జరగనున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తామని, ఆమ్ ఆద్మీ పార్టీతో ఎలాంటి పొత్తు ఉండదని కాంగ్రెస్ పార్టీ శుక్రవారంనాడు ప్రకటించింది. రాష్ట్రంలోని 70 అసెంబ్లీ స్థానాలకు ఒంటరిగానే పోటీ చేస్తామని ఢిల్లీ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవేంద్ర యాదవ్ తెలిపారు. ఏ పార్టీతోనూ పొత్తులుండవని స్పష్టం చేశారు. ఎన్నికల అనంతరమే ముఖ్యమంత్రి ఎవరనే దానిపై కాంగ్రెస్ లెజిస్లేటివ్ పార్టీ నిర్ణయం తీసుకుంటుందని వెల్లడించారు.

**ఇది ధర్మయుద్ధం: కేజ్రీవాల్**

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను 'ధర్మయుద్ధం'గా ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ ఇటీవల అభివర్ణించారు. చాందినీ చౌక్‌లో పార్టీ జిల్లా స్థాయి ఆఫీసుబేరర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. "కౌరవుల్లాగానే వారికి (ప్రత్యర్థులు) డబ్బులు, అధికారం ఉన్నాయి. కానీ పాండవుల తరహాలోనే భగవంతుడు, ప్రజలు కూడా మనవైపే ఉన్నారు" అని అన్నారు.

**43 కమిటీలను ఏర్పాటు చేసిన బీజేపీ**

మరోవైపు, అసెంబ్లీ ఎన్నికల్లో చేయాల్సిన పనులు, అనుసరించాల్సిన వ్యూహాలకు సంబంధించి 43 కమిటీలను ఢిల్లీ బీజేపీ గురువారంనాడు ప్రకటించింది. మహిళలు, యువకులు, ఎస్సీలు, ఓబీసీల లక్ష్యంగా ప్రచారం సాగించడం, కేంద్ర లబ్దిదారులను నేరుగా కలుసుకోవడం వంటి పనులను ఈ కమిటీలు చేపడతాయి. కాగా, ఢిల్లీ 7వ అసెంబ్లీ గడువు 2025 ఫిబ్రవరితో ముగియనుంది. దీంతో ఈలోపు అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. చివరిసారిగా 2020 అసెంబ్లీ ఎన్నికలు ఫిబ్రవరిలో నిర్వహించారు. 'ఆప్' ఘనవిజయం సాధించడంతో కేజ్రీవాల్ వరుసగా మూడోసారి ముఖ్యమంత్రి అయ్యారు. మద్యం పాలసీ స్కాములో మనీలాండరింగ్ ఆరోపణలతో కేజ్రీవాల్ ఇటీవల రాజీనామా చేయడంతో ఆప్ సీనియర్ నేత అతిషి సీఎం పగ్గాలు చేపట్టారు.

# సంక్షేమ హాస్టళ్లను గత ప్రభుత్వం పట్టించుకోలేదు

బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌పై మంత్రి కొండా సురేఖ సంచలన ఆరోపణలు చేశారు. గురుకులాల్లో కుట్రల వెనుక ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హస్తం ఉందని ఆమె ఆరోపించారు. గతంలో ఆయన గురుకులాల కార్యదర్శిగా పని చేశారని గుర్తు చేశారు. తన అనుచరులనే సిబ్బందిగా నియమించుకున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో గురుకులాల కుట్రల వెనుక ఆయన హస్తం ఉందన్నారు. ఈరోజు ఆమె మీడియాతో మాట్లాడుతూ... సంక్షేమ హాస్టళ్లను గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. హాస్టళ్లలోని విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక హాస్టల్లో ఓ విద్యార్థిని చనిపోయిందన్నారు. బాధిత విద్యార్థినికి ప్రత్యేక వైద్య సదుపాయం అందించామన్నారు. దురదృష్టవశాత్తూ చనిపోయిందన్నారు. ఆమె మృతిపై రాజకీయం చేయవద్దని కోరారు. బీఆర్ఎస్ హయాంలో హాస్టళ్లలో భోజనంలో పురుగులు వచ్చేవన్నారు. సంక్షేమ హాస్టళ్లలో సదుపాయాలు కొరవడినా బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు. విద్యార్థిని మృతిని రాజకీయం చేయవద్దని కోరారు.



**అందుకే కేటీఆర్ పదేపదే జైలుకు పోతా అంటున్నాడు**

కేటీఆర్ ఏదో తప్పు చేసినట్లున్నాడని, అందుకే జైలుకు పోతానని పదేపదే అంటున్నాడని మంత్రి అన్నారు. గిరిజనుల కోసం జైలుకు పోతానంటున్నాడు... మూసీ నది కోసం జైలుకు పోతానని అంటున్నాడు... కానీ తాను చేసిన తప్పులకు జైలుకు పోతానని కేటీఆర్‌కు తెలుసు... అందుకే ప్రజల కోసం జైలుకు పోతానని అంటున్నాడని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో తాను కూడా ఎమ్మెల్యేగా ఉన్నానని, కానీ కేసీఆర్ లేదా కేటీఆర్ ఎప్పుడైనా ఎమ్మెల్యేలను కలిసి సమస్యలు విన్నారా? అని ప్రశ్నించారు. కనీసం వారు మంత్రులకు కూడా దొరకలేదని విమర్శించారు. కానీ ఈరోజు నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ప్రజలు ఐదేళ్లు పాలించాలని అధికారం ఇస్తే ప్రభుత్వాన్ని దింపుతానని సైకోరావు అనడం విడ్డూరమని కేటీఆర్‌ను ఉద్దేశించి అన్నారు. కానీ తాను చేసిన తప్పులకు జైలుకు పోతానని కేటీఆర్‌కు తెలుసునన్నాడు

# ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లేకి బుద్ధితో వ్యవహరిస్తోంది



హైదరాబాద్ : తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం లేకి బుద్ధితో వ్యవహరిస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. దీక్షా దివస్ సందర్భంగా తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ప్రసంగించారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లేకి బుద్ధితో వ్యవహరిస్తోంది.. బంజారా ఆడబిడ్డలు తమ వేషధారణలో సంప్రదాయంగా దీక్షా దివస్‌లో పాల్గొనడానికి వస్తుంటే క్యాన్సర్ హాస్పిటల్ నుంచి ఇక్కడి వరకు వీధి దీపాలు ఆర్పేశారు. అంతేకాకుండా బీఆర్ఎస్ ఫ్లెక్సీలు చింపేశారు. ఈ ప్రభుత్వానిది లేకి బుద్ధి అని అర్థమవుతోంది. కాంగ్రెస్ తన చిల్లర బుద్ధిని రుజువు చేసుకుంది. మనం ఎవర్నో తిట్టడానికి విమర్శించడానికి ఈ కార్యక్రమం పెట్టుకోలేదు అని కేటీఆర్ తెలిపారు.

నిన్న ఏదారిలో నడిచి వచ్చామో తెలుసుకోకపోతే రేపు ఏ బాటలో నడవాలో అర్థం కాదు. కాబట్టి చరిత్రలను అర్థం చేసుకోకుండా భవిష్యత్‌ను నిర్మించలేం. గతం తెలుసుకోకుండా గమ్యాన్ని చేరుకోలేం. ఈ తరం పిల్లలకు తెలంగాణ ఉద్యమ చరిత్ర, కేసీఆర్ భూమిక తెలియజేప్పే బాధ్యత మనందరిది. ఇప్పటి తరానికి తెలంగాణ సాధించిన వ్యక్తిగా, తొలి ముఖ్యమంత్రిగా కేసీఆర్ తెలియొచ్చు. కానీ పోరాటాలు, త్యాగాల చరిత్ర, విద్యార్థి అమరవీరుల త్యాగం కూడా తెలియాలని కేటీఆర్ అన్నారు.

-మొదటిపేజీ తరువాయి


నృత్య రూపాలు, చిత్రకళలు, చరిత్ర పాఠాలు, శిలాశాసనాలు ఎన్నెన్నో రకాలుగా ఘనమైన సంస్కృతిని, మహనీయులను, వైతాళికులను గుర్తు చేసుకునే విధంగా మనకు ఉపయోగపడ్డాయని కేటీఆర్ తెలిపారు.

ఏ జాతి అయితే తన చరిత్రను విస్మరిస్తుందో ఆ జాతి పరాయి పెత్తనంలో బానిసగా మారిపోతోంది. ఒక ప్రాంతాన్నో, ఒక దేశాన్నో ఓడించి వశం చేసుకున్న విజేతలు.. పరాజితుల చరిత్రను చెరిపేసే ప్రయత్నం చేస్తారు. మానసిక దాడి చేసి లొంగదీసుకునే ప్రయత్నం చేస్తారు. బ్రిటీష్ వారి నుంచి మొదలుకుంటే సమైక్యాంధ్ర శక్తుల దాకా ఇదే ప్రయోగం చేశారు. తెలంగాణ భావజాలం మీద కూడా అనేక దాడులు జరిగాయి. ఆంధ్రా %-% తెలంగాణ పంచాయితీలు, హైదరాబాద్ అట్టుడికిపోతుందని, తెలంగాణ నాయకత్వానికి పరిపాలన సమర్థత లేదని దాడి జరిగింది. కానీ వాటన్నింటిని పటాపంచలు చేస్తూ కేసీఆర్ ముఖ్యమంత్రిగా భారతదేశంలో తెలంగాణ నవంబర్ వన్‌గా నిలబెట్టారు అని కేటీఆర్ గుర్తు చేశారు.

ఒక జాతి సంక్షోభంలో ఉన్నప్పుడు తల్లడిల్లుతున్నప్పుడు ఒక యోధుడు పుడుతాడు. ఆ యోధుడు స్పార్టకస్, గాంధీ, మార్టిన్ లూథర్ కింగ్, నెల్సన్ మండేలా.. ఎవరో ఒకరు పుట్టి.. ఆ జాతిని మేల్కొలిపితే కదిలి మళ్లీ తిరిగి స్వాతంత్ర్యం సాధించుకున్నారు. ప్రతి దేశానికి, ప్రాంతానికి, జాతికి ఒక కథ ఉంటుంది. ఒక కథా నాయకుడు ఉంటాడు. ప్రతినాయకులు ఉంటారు. త్యాగాలు, విద్రోహాలు ఉంటాయి. జయాలు, అపజయాలు ఉంటాయి. ఎదురుదెబ్బలు, గుణపాఠాలు ఉంటాయి. అలాగే తెలంగాణ కథలో కూడా ఉన్న ఒక్క కథా నాయకుడు కలిసొచ్చే కాలానికి నడిపొచ్చే కొడుకు 2001లో గులాబీ జెండాతో తెలంగాణ తల్లికి జన్మనిచ్చిన తనయుడు కేసీఆర్ గారి రూపంలో మన ముందుకు వచ్చాడు. మన కథను తెలంగాణ జాతి వ్యథను రేపటి తరానికి నరనరాన ఎక్కించాల్సిన బాధ్యత ఉన్నది. లేకపోతే మళ్లీ మన తెలంగాణ జాతి పరాయి దండయాత్రలో ఓడిపోయే ప్రమాదం ఉన్నది. అది కాంగ్రెస్ ప్రభుత్వం దాడి రూపంలో మనకు కనబడుతుందని కేటీఆర్ అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వానిది లేకి బుద్ధి.. నిప్పులు చెరిగిన కేటీఆర్

# హైదరాబాద్‌లో ఊపిరి తీస్తున్న గాలి



**హైదరాబాద్ :** మహానగరంలో పొల్యూషన్‌తో మానవ మనుగడకు ప్రమాదం పొంచి ఉంది. నగరంలో పెరుగుతున్న జనాభా దృష్ట్యా రోజురోజుకు వాహనాలు పెరుగుతున్నాయి. దీంతో పొల్యూషన్ అత్యధిక స్థాయిలో రికార్డు అవుతోంది. మరీ ముఖ్యంగా సెకండ్ హ్యాండ్ వాహనాలు, డీజిల్ వాహనాల ద్వారా ఎక్కువగా కాలుష్యం నమోదవుతోంది. పొల్యూషన్ కారణంగా శ్వాసకోస ఇబ్బందులతో మృతుల సంఖ్య నానాటికి పెరుగుతోంది. నగరంలో వాయు కాలుష్యం కారణంగా గత 10 ఏళ్లలో 6వేల మందికి పైగా చనిపోయారని గణాంకాలు చెబుతున్నాయి. రీసెంట్‌గా ప్రముఖ ఆరోగ్య జర్నల్ ది లాన్సెట్ ప్లానెట్ విడుదల చేసిన రిపోర్ట్ ప్రజలను ఆదోంళనకు గురిచేస్తోంది. లాస్ట్ ఇయర్ 2023లోనే కాలుష్యంతో 1,597మంది మరణించినట్లు లాన్సెట్ లెక్కలు చెబుతున్నాయి.తెలంగాణలో రవాణా శాఖ లెక్కల ప్రకారం 2024 మే 31 నాటికి మొత్తం వాహనాలు ఒక కోటి 65 లక్షల 65 వేల 130 వాహనాలు ఉన్నట్లు రవాణాశాఖ చెబుతోంది. ఒక్క గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోనే సుమారు 80 లక్షలకు పైన వాహనాలు తిరుగుతున్నట్లు అధికారుల లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. వాటి నుంచి రోజుకు 1500 టన్నులకు పైగా కాలుష్యకారకాలు విడుదలవుతున్నాయని సంబంధిత అధికారులు వెల్లడించారు. దీంతో చర్యలు చేపట్టింది ప్రభుత్వం.కాలుష్యాన్ని నియంత్రించేందుకు 15 ఏళ్లు దాటిన వాహనాలను స్వచ్ఛందంగా స్క్రాప్‌కు తరలించాలని సూచిస్తున్నారు రవాణా శాఖ అధికారులు. హైదరాబాద్ నగరంలో ఢిల్లీ తరహా కాలుష్య పరిస్థితులు రావొద్దనే ముందస్తు చర్యలు చేపడుతున్నారు. భవిష్యత్తు తరాల దృష్ట్యా ఈవీ కొత్త పాలసీని తీసుకొచ్చింది ప్రభుత్వం. అత్యధిక స్థాయిలో ఈవీ రాయితీ ఇస్తోంది. రోడ్డు, రిజిస్ట్రేషన్ ట్యాక్స్ లో 100శాతం మినహాయింపులు ప్రకటించింది. అంతేకాకుండా చార్జింగ్ స్టేషన్లు మెరుగుపరచడానికి చర్యలకు చేపట్టింది. రాష్ట్రంలో కొత్తగా 6వేల ఎలక్ట్రిక్ వాహన చార్జింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. ఈ దిశగా తెలంగాణ రెడ్‌కో కసరత్తు వేగవంతం చేసింది. ప్రభుత్వ చర్యలతో రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వెహికల్స్ వాడకం పెరుగుతోంది. దాదాపుగా ఇప్పటివరకు 1 లక్షా70వేల ఎలక్ట్రిక్ వాహనాలు రిజిస్ట్రేషన్ పూర్తయ్యాయని అధికారులు అంచనా వేస్తున్నారు. ఎక్కువగా టూ, త్రీ, ఫోర్ వీలర్ ఎలక్ట్రిక్ వాహనాల కొనుగోలు చేసేందుకు ప్రజలు ఇంట్రెస్ట్ చూపుతున్నట్లు తెలుస్తోంది. ఇది ఇలాగే కొనసాగితే రాష్ట్రంలో.. హైదరాబాద్లో వాయు కాలుష్యం కొంత మేర తగ్గించవచ్చని అధికారులు భావిస్తున్నారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కొత్తగా వెహికల్ కొనాలని ఆలోచన ఉన్నవారు ఈవీ వైపు మొగ్గుచూపాలని సూచిస్తున్నారు అధికారులు.

సనత్ నగర్ ప్రాంతం... మహానరకం

స్వచ్ఛమైన వాతావరణంలో, గాలిలో సూక్ష్మ దూళి కణాల స్థాయి క్యూబిక్ మీటర్‌కు 50 మైక్రోగ్రాముల లోపు ఉండాల్సి ఉండగా సనత్ నగర్ పారిశ్రామిక ప్రాంతంలో 255 నుంచి 300 మైక్రోగ్రాములుగా నమోదవుతుంది. దీంతో ఈ ప్రాంతంలో ఎక్కువ మంది శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఎదుర్కొనే అవకాశం ఉన్నట్లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి గణాంకాలు చెబుతున్నాయి. సనత్ నగర్ ఏరియాలలో ఈ నెల 22, 23, 24, 25 తేదీల్లో గాలి నాణ్యత ప్రమాదకర స్థాయికి చేరింది. ఆ తేదీల్లో 254, 253, 274, 298 గా నమోదైంది. మరో వైపు సిటీలోని ఇతర ప్రాంతాల్లోనూ ఎయిర్ క్వాలిటీ పడిపోతుంది. కొన్ని ఏరియాల్లో ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ మోడరేట్‌గా నమోదవుతున్నది. వాస్తవానికి గాలివాటాన్ని బట్టి గాలి నాణ్యత పెరగడం, తగ్గడం ఉంటుంది. ఒకచోట నమోదయ్యే వాల్యూస్ ఆ ప్రాంత చుట్టుపక్కల నాణ్యతను కూడా సూచిస్తాయి. ఈ లెక్కన నగరంలో చలికాలం గాలి నాణ్యత సరిగ్గా ఉండడం లేదని చెప్పవచ్చు.మరోవైపు బొల్లారం పారిశ్రామిక వాడలో 118, హెచ్‌సీయూ ప్రాంతంలో 128, పటాన్ చెరువులో 151, పాశమైలారంలో 126, సోమాజిగూడలో 121, జూపార్కు వద్ద 102 మైక్రో గ్రాములు ఉంటున్నట్లు అధికారిక లెక్కలు చెపుతున్నాయి.కాలుష్యాన్ని నివారించేందుకు నగరం లోపల, వెలుపల ఉన్న పరిశ్రమలతో వాయు కాలుష్యానికి సంబంధించిన పర్యావరణానికి అనుకూలమైన టెక్నాలజీని ఉపయోగించాలి. సోలార్, విండ్ పవర్ వంటి పునరుత్పత్తి వనరులను ప్రోత్సహించాలి. ప్రతి సంవత్సరం వాయు కాలుష్యాన్ని నివారించేందుకు వీలవుతుందని వాతావరణ కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు చెబుతున్నారు. కాలం చెల్లిన పాత వాహనాలకు రహదారపై తిరగకుండా చూడడం, కొత్త వాహనాలకు ఎమిషన్ ప్రమాణాలను కఠినంగా అమలు చేయడం అవసరమని పీసీబీ స్పష్టం చేసింది. నగరంలో మొక్కలు నాటడం, పచ్చని ప్రదేశాలను పెంపొందించడం ద్వారా వాయు నాణ్యత మెరుగుపరవచ్చని తెలిపింది. ప్రజలకు వాయు కాలుష్యం వల్ల జరిగే హాని, దాని ప్రభావాలు, నివారణ మార్గాల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించింది. ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేయాలని పీసీబీ హెచ్చరిస్తుంది. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించాలని, పాత పరిశ్రమలను ఆధునికీకరించి కాలుష్యాన్ని తగ్గించడానికి మార్పులు చేయాలని సూచించింది.. పొల్యూషన్లో కార్బన్ మోనాక్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్, నైట్రస్ ఆక్సైడ్ వంటివి ఉంటాయి. పార్టీ ప్లేట్ మేటర్స్ పీలుస్తున్నప్పుడు అప్పర్ రెసిపీలో ఫిల్టర్ అవుతుంటాయి. వింటర్ సీజన్లో గాలిలో తేమ ఎక్కువగా ఉంటుంది. దాంతో కార్బన్ డయాక్సైడ్ ఒకే దగ్గర కాన్సన్ట్రేట్ అవుతూ ఉంటుంది. ట్రాఫిక్ కానిస్టేబుల్స్ గాని, రెగ్యులర్‌గా డ్రైవింగ్ చేసేవారు కానీ, రోడ్డుపై వీధి వ్యాపారాలు చేసేవారు కానీ పొల్యూషన్ బారిన పడే అవకాశం ఎక్కువగా ఉంది. వారు ఎక్కువగా జాగ్రత్తగా ఉండటం మంచిదని" డాక్టర్ ప్రమోద్ కుమార్ తెలిపారు.ఎక్కువగా పొల్యూషన్ బారిన పడే వారికి ఎలర్జిక్ రైనాయిటీస్ అనే ఒక జబ్బు ఎక్కువగా వస్తూ ఉంటుంది. తుమ్ములు రావడం, ముక్కు కారడం, ముక్కులు బ్లాక్ కావడం లాంటి సింటమ్స్ ఉంటాయి. ఒకసారి ఎక్కువ రోజులు ఉండటం వల్ల వేరే ఇబ్బందులు కూడా వచ్చే అవకాశాలు ఉన్నాయి. లంగ్స్‌లో బ్లాక్ ఐటీస్ అనేది కూడా వస్తుంది. ఆ తర్వాత ఊపిరితిత్తులలో నిమోనియాగాని, సీఓపీడీ గాని వచ్చే అవకాశాలు ఉన్నాయి. తేమ ఎక్కువగా ఉండటం వల్ల చలికాలంలో వైరల్ ఇన్ఫెక్షన్‌లు, బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్‌లు ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉన్నాయి. ఈ చలికాలం బ్యాక్టీరియా ఎక్కువగా గాల్లో తేలాడుతూ ఉంటుంది ఆ సమయంలో ఆ గాలి పీల్చడం వల్ల ఇన్ఫెక్షన్లు ఆల్రెడీ జబ్బు ఉన్న వాళ్లపై ఎక్కువ ప్రభావం పడే అవకాశాలు ఉన్నాయి. చిన్నపిల్లలలో ఎక్కువగా వైరల్ ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశాలు ఉన్నాయి. పిల్లలకు ఎలర్జీ ప్రాబ్లమ్‌లు కూడా ఎక్కువగా ఈ మధ్య వస్తున్నాయి. పిల్లలలో ఇమ్యూనిటీ పవర్ తక్కువగా ఉండటంలో ఎక్కువ శాతం ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశాలు ఉన్నాయి. క్రానిక్ అబ్స్ట్రక్టివ్ పల్మోనాలజీ డిసీజ్ ఎక్కువగా స్మోకింగ్ చేసే వాళ్ళకి వస్తుంది. స్మోకింగ్ చేస్తూ ఇటువంటి పొల్యూషన్ ఎక్కువైనప్పుడు ఆ ప్రాబ్లం ఇంకా ఎక్కువ అయ్యే అవకాశం ఉంటుంది. పొల్యూషన్ వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశాలు కూడా ఎక్కువగా ఉంటాయి. తప్పకుండా కంటిన్యూగా ఎక్స్పోజింగ్ అయ్యే వాళ్ళు మాస్క్ ఖచ్చితంగా ధరించాలని డాక్టర్ ప్రమోద్ కుమార్ సూచించారు.

## సంక్రాంతికి రైతు భరోసా

-మొదటిపేజీ తరువాయి

వేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు.

**తెలంగాణ సర్కార్ సంచలన నిర్ణయం..**

కేసీఆర్ 10 ఏళ్లలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదలకి ఇవ్వలేదని విమర్శించారు. వచ్చే నెలలో ఇందిరమ్మ ఇండ్ల పథకం ప్రారంభిస్తామని తెలిపారు. 7 లక్షల కోట్లు అప్పు చేసి కాళేశ్వరం కడతా అని చెప్పి కూలిపోయే కాళేశ్వరం కట్టారని విమర్శించారు. వచ్చే మూడేళ్లలో ప్రతీ ఊరికి బీటీ రోడ్ వేస్తామని.. మండలం నుంచి జిల్లా కేంద్రానికి రహదారి విస్తరణ చేస్తామని వెల్లడించారు. ప్రభుత్వం వచ్చిన మూడో రోజు నుంచే బావ బామ్మర్ది ప్రజా ప్రభుత్వం పడిపోతుందని విమర్శిస్తున్నారంటూ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

**దీక్షా దివస్‌పై కౌంటర్..**

అలాగే.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దీక్షా దివస్‌పై మంత్రి కోమటిరెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. "ఇందాక ఎక్కడోకాయన కేసీఆర్ బొమ్మ పెట్టి దీక్షా దివస్ అని పోస్టర్ చుసిన.. బీఆర్ఎస్ నేతల హడావిడి చూస్తే నవ్వాలో ఏడవాలో అర్థం కావడం లేదు. అయన గ్లూకోజులు, విటమిన్స్ తీసుకుంటూ చేసిన దీక్షకు కూడా ఇంత బిల్డప్ ఇస్తారా? కేసీఆర్ దీక్షలో ఏం తీసుకున్నారో మా గోనె ప్రకాష్ రావుని అడిగితే కుల్ల కుల్ల చెప్తడు" అంటూ కామెంట్స్ చేశారు. కేసీఆర్ ది నకిలీ దీక్ష అంటూ వ్యాఖ్యలు చేశారు. బూస్ట్ తాగుతూ, సెలైన్లు, విటమిన్స్ తింటూ దీక్ష చేసి పెద్ద త్యాగం చేసినట్టు సీన్ క్రియేట్ చేస్తున్నారని మండిపడ్డారు. కానిస్టేబుల్ కిష్టయ్యది, శ్రీకాంతాచారి ది నిజమైన త్యాగమన్నారు. తెలంగాణ ఏర్పాటు సోనియా గాంధీ నిర్ణయంతో జరిగిందన్నారు. "నేను నల్గొండ చౌరాస్తలో 11 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేశాను. కేసీఆర్ లాగా ఎప్పుడు ప్రచారం చేసుకోలే. మూడేండ్లు మంత్రి పదవి ఉండగా నేను రాజీనామా చేశాను" అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు.

**కేసీఆర్‌ది ఫేక్ దీక్ష: గోనే ప్రకాష్**

అలాగే కేసీఆర్ దీక్షపై మాజీ ఎమ్మెల్యే గోనే ప్రకాష్ రావు కూడా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేసీఆర్ చేసింది ఫేక్ దీక్ష అని.. దీక్ష సమయంలో జ్యూస్లు, మెడిసన్లు తీసుకున్నారన్నారు. రాష్ట్ర ఇంటలిజెన్స్, సెంట్రల్ ఇంటెలిజెన్స్ వైఫల్యం చెందిందని తెలిపారు. కేసీఆర్ ఫ్లూయిడ్స్ తీసుకుంటున్నారని అప్పుడే మీడియాకి తెలిపానని.. హరీష్ రావు చస్తా అని బెదిరించి పెట్రోల్ పెట్టుకున్నారు కానీ అగ్గిపెట్టే లేదన్నారు. కేసీఆర్ ఉద్యమ కారులను రెచ్చిగొట్టి 1200 ప్రాణాలు తీశారని ఆరోపించారు. "రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను, కేసీఆర్ దొంగ దీక్ష దివాస్‌పై కమిటీ వేసి దర్యాప్తు జరపాలి" అని డిమాండ్ చేశారు. మొదటి అసెంబ్లీ లో 1200 మంది చనిపోయారని చెప్పారని.. తెలంగాణ ఉద్యమంలో చనిపోయిన అమరవీరుల కుటుంబాలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రెండు రోజుల నుంచి దీక్ష దివాస్ పేరుట బీఆర్ఎస్ హడావుడి చేస్తోందన్నారు. తెలంగాణ జాగృతి పేరిట కవిత ఈరోజు రంగ ప్రవేశం చేస్తున్నారన్నారు. కేసీఆర్ దొంగ దీక్షను బయటపెడతామని గతంలో జైపాల్ రెడ్డి చెప్పారని ఈ సందర్భంగా గోనె ప్రకాష్ రావు గుర్తుచేశారు.

## లగచర్ల భూసేకరణ రద్దు

-మొదటిపేజీ తరువాయి

స్థానిక రైతులు తీవ్రంగా వ్యతిరేకించిన సంగతి తెలిసిందే. ఈ నెల 11న వికారాబాద్ జిల్లా కలెక్టర్ సహా ఇతర అధికారులు ప్రజల అభిప్రాయ సేకరణ కోసం గ్రామానికి చేరుకోగా వారిపై స్థానిక రైతులు దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో వెంకట్ రెడ్డి అనే ప్రత్యేక అధికారి తీవ్రంగా గాయపడ్డారు. అంతేకాకుండా, కలెక్టర్ సహా ఇతర అధికారుల వాహనాలు కూడా ధ్వంసం అయ్యాయి. ఘటనపై రేవంత్ ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేయగా.. మొత్తం19 మంది రైతులను నిందితులుగా గుర్తించి అరెస్ట్ చేశారు.

## గ్రామ స్థాయి నాయకుల కృషి ఫలితమే



**హైదరాబాద్ :** గ్రామ స్థాయి నాయకుల కృషి ఫలితమే..నేడు రాష్ట్రము లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందని టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ. మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.శుక్రవారం ఇందిరా భవన్ లో జరిగిన పంచాయతీ రాజ్ సంఘటన్ సమావేశం లో పాలోని ప్రసంగించారు.తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందంటే అది గ్రామ స్థాయి నాయకుల కృషి ఫలితమే.. అనుబంధ సంఘాల చైర్మన్ లలో చాలా మంది కార్పొరేషన్ చైర్మన్ లుగా చేసాము. సేవాదల్, ఆర్.జి.పీఆర్.ఎస్ లు రాహుల్ గాంధీకి చాలా ఇష్టం..ఇది రాజీవ్ గాంధీ కి గ్రామ పంచాయతీ లు అంటే ఇష్టం..73, 74 రాజ్యాంగ సవరణ తోనే గ్రామాలకు హక్కులు వచ్చాయి. ఇది రాజీవ్ గాంధీ గారి కృషి. పివి నరసింహ రావు వీటిని అమలు చేశారు.దీని వల్లనే పంచాయితీ లకు గౌరవం వచ్చిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పంచాయతీ లను నిర్లక్ష్యం చేసింది. బిల్లులు ఇవ్వకపోవడంతో సర్పంచులు ఆత్మహత్యలు చేసుకున్నారు కులగణన చాలా ముఖ్యం. ఇది రాహుల్ గాంధీ ఆలోచన..దీని వల్లనే పేదలకు న్యాయం జరుగుతుంది. అధాని, అంబానిలను బీజేపీ పెంచి పోషిస్తుంది మన రాష్ట్రంలో కులగణన సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించడం హర్షనీయం. రాజీవ్, రాహుల్, సోనియాగాంధీ లకు పదవుల మీద ఆశ లేదు.మోడీ కి ఫొటోల పిచ్చి.. పెద్దల కోసం ధన వంతుల కోసం బీజేపీ పని చేస్తుంది. బీజేపీ కేంద్రంలో ఇచ్చిన ఒక్క హామీ నెర వేర్చలేదు. ఈ దేశాన్ని ప్రైవేట్ పరం చేసేందుకు మోడీ కుట్ర చేస్తున్నారని విమర్శించారు.దేశాన్ని కాంగ్రెస్ కాపాడుతుంటే బీజేపీ అమ్మేస్తుంది కాంగ్రెస్ పార్టీ లో పంచాయతీ సంఘటన్ చాలా ప్రాముఖ్యత ఉంది వచ్చే లోకల్ బాడీ ఎన్నికలలో గెలవాలి. వ్యక్తుల ప్రభావం అధికంగా ఉండే పంచాయతీ ఎన్నికల్లో మీరు గెలవాలి. సంస్థ ఇంకా బలోపేతం చెయ్యాలి.. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఇచ్చినప్పుడు.. జనం కేసీఆర్ కు సిఎం గా అవకాశం ఇచ్చారు బంగారు తెలంగాణ అని ప్రజలను మోసం చేశారు.కేసీఆర్ కుటుంబం బంగారు కుటుంబం గా మారింది.. తెలంగాణను బాగా దోచుకున్నారుతెలంగాణ లో 8 లక్షల కోట్ల అప్పు చేశారు.ఇప్పుడు మనం కేసీఆర్ చేసిన అప్పుకు వడ్డీ కడుతున్నామన్నారు..రైతు రుణ మాఫీ, రైతు బంధు, బోనస్ ఇచ్చినం, ఉద్యోగాలు ఇచ్చినం, 200 యూనిట్ల కరెంట్ ఇచ్చాము, 500 రూపాయల గ్యాస్ ఇచ్చాము, ఆరోగ్య శ్రీ ఇచ్చాము.. అన్ని ప్రజలకు వివరించాలి..మనం చేసిన పనులను ప్రజలకు వివరించాలి.. నిజమైన పేదవాళ్లకు ప్రభుత్వ ఫలాలు అందినపుడే మన లక్ష్యం నెరవేరుతుందన్నారు.

## అత్యంత నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లలో తొలి ప్రాధాన్యం

-మొదటిపేజీ తరువాయి

ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్‌లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఏ దశలోనూ లబ్ధిదారులకు ఇబ్బంది కలగవద్దని.. అదే సమయంలో శాఖాపరంగా ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా చూడాలని సూచించారు. ఆదివాసీ ప్రాంతాలు, ఐటీడీఏల పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ప్రత్యేక కోటా ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు అదనంగా గదులు నిర్మించుకునేందుకు లబ్ధిదారులు ఆసక్తి చూపితే అందుకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం సమర్థమంతంగా కొనసాగించేందుకు వీలుగా గృహ నిర్మాణ శాఖ బలోపేతం కావాలని, ఇందుకు అవసరమైన అధికారులు, సిబ్బందిని నియమించుకోవాలని శాఖ ఉన్నతాధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.

## సంపాదకీయం

# ఎఐ, మానవ మేథకు సాటివచ్చేనా?

మనలో చాలా మంది కృత్రిమ మేధ సాధనాలైన (టూల్స్) ఛాట్ జి.పి.టి, డాల్-ఇ, మిడ్ జర్నీ వంటివి ఉపయోగించి, వాటి పని తీరు చూసి మతిపోయేంత రీతిలో ఆశ్చర్యపోయుంటాం. ఛాట్ జి.పి.టి ని వినియోగిస్తుంటే అచ్చం మరో సజీవ మానవుడితో సంభాషిస్తున్న అనుభూతికి లోనవుతాం. మనం అడిగిన ఏ ప్రశ్నకైనా బదులు ఇస్తుంది. సంక్షిప్త అంశాలను తేలిక పదాలతో అర్థమయ్యేలా వివరిస్తుంది. షేక్స్పియర్‌లా కవిత్వం అల్లుతుంది. వచనం రాస్తుంది. వ్యాసాలు, హెూంవర్క్, అసైన్‌మెంట్లు ఇలా ఇదీ అదనీ కాదు. అన్నింటా మనకు సహకరిస్తుంది. డాల్-ఇ, మిడ్ జర్నీలను వినియోగించి మనం ఇచ్చిన సూచనల ఆధారంగా అద్భుతమైన చిత్రాలు రూపొందించవచ్చు. మనలో కళా నైపుణ్యాలు లేకపోయినా అద్భుతమైన కళాకారుడి అవతారం ఎత్తవచ్చు. కృత్రిమ మేధ సాధనాలు లా, మెడిసిన్, లెక్కల పరీక్షలు పెడితే విజయవంతంగా నెగ్గుకొచ్చాయన్న వార్తా కథనాలు వెలువడ్డాయి. వైద్య పరిశోధనా పత్రికల కోసం రూపొందించిన నివేదికలు మనుషులు రూపొందించినవే అన్నంతగా శాస్త్రవేత్తలను నమ్మించాయి. కృత్రిమ మేధ చుట్టూ నిరంతరాయంగా మీడియా సృష్టిస్తున్న ప్రచారపటాటోపం మూలంగా ఈ నూతన సాంకేతిక విప్లవంతో గతంలో ఎన్నడూ లేనంతగా మన జీవితాలు మారిపోనున్నాయనే అభిప్రాయం జనాల్లో పాదుకుంటున్నది. మనుషులకు ఉండేంత మేధస్సుగల ఈ యంత్రాలు మనుషులు చెయ్యగలిగిన పనులన్నీ చేసేస్తూ వివిధ రకాల ఉపాధి అవకాశాలను కొల్లగొట్టేసి మనల్ని పనికిమాలిన వాళ్లుగా మార్చేస్తాయన్న సాధారణ అభిప్రాయం జనంలో ప్రబలిపోయింది. కృత్రిమ మేధతో కూడిన ఆటోమేషన్ (యాంత్రీకరణ) ద్వారా లక్షలాది ఫ్యాక్టరీ ఉద్యోగాలు పోతాయని, అలాగే జర్నలిస్టులు, రచయితలు, ఉపాధ్యాయులు, సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామర్లు, డాక్టర్లు వంటి వృత్తి నిపుణుల అవసరం లేకుండా పోతుందని ఇప్పటికే టన్నుల కొద్దీ వ్యాసాలు వచ్చాయి.కృత్రిమ మేధ సాధనాలు అద్భుతాలే కావచ్చుగాక, కానీ అవి నిజంగానే అంత తెలివైనవా? ఛాట్ జి.పి.టి నిజంగానే మనం వేసిన ప్రశ్నలను అర్థం చేసుకుని, మనం లేవనెత్తిన అంశాలను అవలోకించి స్పందిస్తుందా? కళాకారులు తమ సృజనాత్మక శక్తితో రూపొందించే చిత్రాలు, రాసే కవిత్వం సృష్టించేటపుడు మనిషిలా ఆలోచిస్తాయా? కృత్రిమ మేధ సృష్టికర్తల సహా చాలామంది ఇప్పటికే ఇవి మానవ మేధస్సు వంటి లక్షణాలు కలిగి ఉన్నాయని ప్రకటించేశారు. కృత్రిమ మేధస్సు సాధనాలు మానవ మేధస్సుతో సమానంగా గానీ, దాన్ని దాటిపోయి ఏకైక అత్యుత్తమ సాధనాలుగా మారడానికి ఎంతోకాలం పట్టదన్న వాదన కూడా చేస్తున్నారు. ఈ వాదనలకు మనం మోసపోవాల్సిన అవసరం లేదు. వాస్తవానికి ఈ కృత్రిమ మేధ సాధనాలు మానవ మేధస్సుకు దరిదాపుల్లో లేవు. ప్రస్తుతం వీటిపై కొనసాగుతున్న పరిశోధనలు సమీప భవిష్యత్తులో మానవ మేధస్సుతో సరితూగగల వ్యవస్థను సృష్టించలేవు. అవి రూపొందించే పాఠాలు, సందేశాలు, చిత్రాలు, ఆఖరికి 'కోడ్'లను కూడా అర్థం చేసుకునే పరిజ్ఞానం కానీ, వాటి మీద పట్టుగానీ ఈ సాధనాలకు ఉండవు. కృత్రిమ మేధ ప్రధానంగా ఇప్పటికే ఇంటర్నెట్‌లో అందుబాటులో ఉన్న సమాచారం, చిత్రాల మీద ఆధారపడి పని చేస్తుంది. అందుబాటులో ఉన్న సమాచారానికి సంబంధించిన గణాంక ధోరణుల సాయంతో ఏ పదం తర్వాత ఏ పదం, ఏ విభక్తి తర్వాత ఏ వాక్యం రావాలో గ్రహిస్తుంది. అవి రూపొందించే వాక్యాలు, చిత్రాలు, పాఠాలు అన్నీ ఈ గణాంక ధోరణుల ఆధారంగా కలగాపులగం చేసి కొత్తగా మనకు అందివ్వడంతో ఈ సాధనాలకు ఆయా విషయాల మీద చాలా పట్టు ఉందని భ్రమపడతాం. అంటే ఈ సాధనాలు పనికిమాలినవనో, గొప్ప ఆవిష్కరణలు కాదనో చెప్పడం నా ఉద్దేశ్యం కాదు. మన పనిలో ఇవి చాలా గొప్పగా ఉపకరిస్తాయి. కాకపోతే వాటి మేధస్సు మీద అతిగా ఆధారపడితే అది పొరపాటు ధోరణులకు దారితీస్తుంది. ఒక్కోసారి వినాశకర ఫలితాలు దాపురిస్తాయి. ఉదాహరణకు మన సెల్‌ఫోన్లలో 'ఆటో కలెక్ట్', 'ఆటో కంప్లీట్ అన్న ఫీచర్లు ఉంటాయి. మనం ఏదన్నా టైప్ చెయడానికి పూర్తిగా వాటి మీదే ఆధారపడితే అది ఇచ్చే సలహాలు పొరబాటు అర్థాలకు దారితీసే అవకాశం ఉంటుంది. కాబట్టి స్వయంగా మనం దానిని సరిచూసుకోవాల్సి ఉంటుంది. తప్పులు సరిదిద్దుకోవాల్సిన అవసరం ఉంటుంది. మనం ఈ ఫీచర్లను వాడుతున్నంత మాత్రాన అవి 'తెలివైనవి' అనుకోగలమా. కృత్రిమ మేధ సాధనాలన్నీ ఈ ప్రాతిపదికన అభివృద్ధి చేసినవే. మనం రూపొందించిన వ్యాసాలలో పదబంధాలలో మార్పులు, సంక్లిష్టంగా ఉన్న వాక్యాలను సాధారణీకరించడం సంక్షిప్తం చెయ్యడం వంటి పనులకు ఛాట్ జి.పి.టి ఉపయోగపడుతుంది. అంతే తప్ప సాధికారిక సమాధానాలు ఇచ్చే శక్తి వాటికి ఉండదు. మానవ మేధస్సుతో సృజించే రచనలకు ఎంత మాత్రం సరిసాటి కావు. అలాగే కోడ్ రాయడానికి అందుబాటులో ఉన్న కోపైలట్ వంటి వాటికి కూడా పరిమితులు ఉన్నాయి. ఇది రూపొందించిన కోడ్‌ను సమీక్షించకుండా ఎవరూ ఏ కోడ్‌నూ వినియోగంలోకి తీసుకురాలేరు. ఇవాళా రేపు కార్పొరేట్ వ్యాపార వాణిజ్య సంస్థలు మానవ వనరుల మీద చేసే ఖర్చు ఎప్పటికప్పుడు తగ్గించుకోవాలనే సంస్కృతికి అలవాటు పడ్డాయి. ఇందులో భాగంగానే అవకాశం ఉన్న ప్రతి చోటా ఉద్యోగులను తొలగించి ఈ సాధనాలను వినియోగిస్తున్నాయి. అయితే వీటి మీద సరైన పర్యవేక్షణ లేని మూలంగా పొరపాట్లు దొర్లే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. అలాగే ఈ కృత్రిమ సాధనాలను వినియోగించి తప్పుడు సమాచారం సృష్టించడం, డీప్-ఫేక్ వీడియోలు తయారు చేయడం వంటి హానికర ధోరణులకు పాల్పడే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి వీటి పట్ల తగు జాగ్రత్త వహించాలి.కృత్రిమ మేధ ద్వారా సృష్టించే కళలు, సాహిత్యం, సినిమాల పట్ల నైతిక విలువల ఆందోళనలూ ఉన్నాయి. కృత్రిమ మేధ సాధనాల ద్వారా ఒక కళాకారుడి సృజనాత్మక కళా సృష్టి ధోరణులను ఆధారంగా చేసుకుని చిత్రాలు రూపొందించవచ్చు. కానీ ఇది మేధో చౌర్యం కిందకు వస్తుంది. ఇప్పటి వరకు మనం చర్చించిన కృత్రిమ మేధ ప్రోగ్రామ్‌లన్నీ జనరేటివ్ ఎ.ఐ కోవ కిందకు వస్తాయి. ఇవిగాక మరికొన్ని కృత్రిమ మేధ సాధనాలున్నాయి. వీటి ఆధారంగా అంచనాలు, నిర్ణయాలు రూపొందిస్తారు. ఈ ప్రోగ్రామ్‌లు గత సమాచారం ఆధారంగా భవిష్యత్తు పరిణామాల మీద ఒక అంచనాను అందిస్తాయి. ఇప్పటికీ వీటిని ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో ప్రభుత్వ, ప్రైవేటు కార్యకలాపాల్లో విరివిగా వాడుతున్నారు. అయితే ఈ ఎ.ఐ నిర్ణయం తీసుకునే విధానాలలో తప్పుల మూలంగా చాలామందికి న్యాయంగా పరిష్కారం కావాల్సిన ఇన్స్యూరెన్స్ క్లెయిమ్‌లు, మెడికల్ క్లెయిమ్‌లు నిరాకరించబడడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందకుండా చేసిన దృష్టాంతాలు అనేకం వెలుగులోకి వచ్చాయి. అమెరికాలో ఎ.ఐ ఆధారంగా చేసిన నిర్ణయాల మూలంగా ఆ దేశంలోని మైనార్టీలు దీర్ఘకాలం కారాగార శిక్షలు అనుభవిస్తున్న వైనం బట్టబయలయ్యింది. పిల్లలకు సరైన పోషకాహారం అందించడం లేదనే తప్పుడు సమాచారం ఆధారంగా అనేక మంది తల్లిదండ్రులకు వారి బిడ్డల మీద ఉండే హక్కులకు దూరం చేశారు. ప్రజలకు వైద్య సదుపాయాలు అందకుండా పోయిన సందర్భాలూ ఉన్నాయి. ఈ కృత్రిమ మేధ సాధనాలకు%౫%నిర్ణయాలు తీసుకునేందుకు అనువుగా%౫%అందుబాటులో ఉంచిన సమాచారం శాస్త్రీ యంగా నియంత్రించినది కాకపోవడమే ఇందుకు కారణం. ఈ సాధనాలు చేసే నిర్ణయాలకు ఉన్న ప్రాతిపదికలను బహిరంగంగా వెల్లడించడం లేదు. అందుకే ఇవి చేసే నిర్ణయాలు ఏకపక్షంగా, పారదర్శక లేమితో ఉంటున్నాయి. పౌరుల, ఖాతాదారుల న్యాయమైన హక్కులను నిరాకరించ డానికి ప్రభుత్వాలు, ప్రైవేటు కార్పొరేట్ సంస్థలూ ఈ సాధనాలను వాడుతున్నాయనేది బహిరంగ రహస్యమే. ఈ కృత్రిమ మేధ రూపొందించిన అల్గరిథమ్ మీద ఆధారపడి సామాజిక మాధ్యమాల్లో ఏ అంశాన్ని ప్రము ఖంగా చలామణి చెయ్యాలో నిర్ణయిస్తున్నారు. అలాగే అభ్యంతరకర చిత్రాలు, పోస్టులను తొలగించడానికి వీటి సహకారం తీసుకుంటున్నారు. కానీ వాస్తవానికి అసంబద్ధ, విద్వేషపూరిత సమాచారాన్ని కనుగొని నిలవరించడంలో ఈ అల్గరిథమ్ విఫలమయ్యిందని ఈ మధ్యకాలంలో స్పష్టంగా తెలిసి వచ్చింది. ప్రభుత్వాలకు నొప్పి కలిగించే రాజకీయ అంశాలను తొక్కిపెడుతున్నాయి. ఇది 'కంటెంట్ మోడరేషన్' పేరిట సెన్సార్‌కి పాల్పడడమే. సామాజిక మాధ్యమాల్లో 'ఫేక్ న్యూస్' (తప్పుడు సమాచారం) ఎంతటి ఉత్పాతం సృష్టిస్తుందో మనం నిత్యం చూస్తున్నాం.

# ఖండాంతర ఖ్యాతిని ఆర్జించిన ఏల్చూరి

ఏల్చూరి విజయరాఘవ రావు (నవంబర్ 3, 1925 – నవంబర్ 30, 2011) ఖండాంతర ప్రఖ్యాత భారతీయ సంగీత కారుడు, వేణుగాన విద్వాంసుడు, సంగీత దర్శకుడు, సంగీత బాణీలు సమకూర్పులో నిష్ణాతుడు, నర్తకుడు, బహుభాషా కోవిదుడు, ప్రయోక్త, సంగీత నాటక అకాడమి అవార్డు గ్రహీత, "పద్మశ్రీ" విజేతయైన అత్యంత ప్రతిభా వంతుడు. "రఘుపతి రాఘవ రాజారాం" పాట స్వరకర్త. మహాత్మా గాంధీనే తన రామధున్ కార్యక్రమం ద్వారా మెప్పించాడు. సర్దార్ పటేల్ కు స్వస్థత చేకూర్పు కోసం, కొంత కాలం సంగీతం వినిపించాడు. ఖండాంతర ఖ్యాతి నార్జించాడు. ప్రపంచంలో మూడు ఖండాలలో ఒకసారి కాదు, ఎన్నోసార్లు ఆయన సంగీత కచేరీలు నిర్వహించాడు. ఆయన వేణునాద రికార్డులు ఇంగ్లండు, పారిస్‌లోనూ లభిస్తాయి. ప్రాచుర్యం పొందాయి. బహు భాషావేత్త గా, వాద్య కారునిగా, నర్తకునిగా, స్వరకర్తగా, రచయితగా, ప్రాసంగికునిగా, ఆయన చేసిన కృషి అనన్య సామాన్యం. విజయ రాఘవరావు ఏల్చూరి రామయ్య, సుబ్బాయమ్మ దంపతుల ద్వితీయ సంతానంగా 1925, నవంబర్ 3 న జన్మించాడు. ఆయన పసి బిడ్డగా ఉండగానె తండ్రి మృతి చెందారు. అయన సోదరుడు నయాగరా కవుల్లో ఒకరైన శ్రీ ఏల్చూరి సుబ్రహ్మణ్యం. తండ్రి నుంచి ఆయనకు సంగీతాభిమానం సంక్రమించింది. ఆయన తెలుగు, ఇంగ్లీష్, హిందీలతో బాటుగా బెంగాలీ వంటి ఇతర భాషలు కూడా క్షుణ్ణంగా అధ్యయనం చేశాడు. విజయ రాఘవరావు తన కళాజీవితాన్ని భరత నాట్యంతో మొదలు పెట్టినప్పటికీ, ఆయన వేణువునే కాక, వాద్యబృంద నిర్వహణనూ, మెళు కువలనూ, స్వరరచననూ, సంగీత ప్రసంగాలనూ అద్భుతంగా నిర్వహించాడు. తెలుగులో కవితలు అకాడమే కాదు, ఇంగ్లీషులో రచనలూ చేశాడు.నరసరావుపేటలో చెరువు కట్ట మీద యాదవుల పిల్లలతో కూడి వారి వద్దనే వేణువు వాయించడం నేర్చుకున్న విజయ రాఘవరావుకు ప్రాథమికంగా గురువు ఎవరూ లేరు. మద్రాసు వెళ్ళి కళా క్షేత్రంలో సంగీతం, రుక్మిణీదేవి అరండేల్ వద్ద భరత నాట్యం అభ్యసించాడు. అక్కడికి వచ్చిన ప్రఖ్యాత నర్తకులు ఉదయ శంకర్ దృష్టిని ఆకర్షించి వారి నృత్య బృందంలో నర్తకుడిగా చేరి, దేశ విదేశాలూ తిరిగాడు. ఆ ప్రదర్శనలు ఇస్తున్నపుడే ఒకసారి రష్యాలో నాట్య ప్రదర్శన అనంతరం వేణు గానంతో అక్కడి శ్రోతల్ని అబ్బుర పరిచగా, ఆ సందర్భంలోనే ఉదయ శంకర్ సోదరుడు పండిట్ రవి శంకర్ తన శిష్యుడిగా స్వీకరించి హిందూస్తానీ సంగీత ప్రపంచం లోకి ఆయన్ని ఆహ్వానించాడు. అలా ఆయన ప్రతిభ మరింతగా విస్తరించింది. సితార్ విద్వాంసుడైన రవిశంకర్‌వద్ద సంగీతం నేర్చుకున్న విజయ రాఘవరావు ఆయనకు నికరమైన







శిష్యుడు. రవిశంకర్ స్వయంగా సంగీతరచన చేసిన అనూరాధా, గోదాన్, మీరా మొదలైన హిందీ చిత్రాల రికార్డింగ్ లన్నిటిలోనూ రావు ప్రధానపాత్ర నిర్వహించాడు. ఫిల్మ్స్ డివిజన్‌వారి అసంఖ్యాకమైన డాక్యుమెంటరీల సంగీతంలో ఆయన రేడియో శబ్దాల దగ్గర్నుంచీ, రకరకాల ప్రపంచ వాద్యాల దాకా అనేకం వాడి విజయ వంతమైన ప్రయోగాలు చేశాడు. 1955 నుండి 1958 వరకు ఢిల్లీ ఆకాశవాణి కేంద్రంలో విజయ రాఘవరావు సంగీత ప్రయోక్తగా, వాద్యబృంద కార్యక్రమ సంవిధాన కర్తగా పనిచేశాడు.గాంధీజీ హత్య జరిగినపుడు 'రఘుపతి రాఘవ రాజారాం' అనే గీతాన్ని శృతిలయ బద్ధంగా ఎడతెగకుండా వాద్యసంగీత రూపంగా ప్రసారం చేయించాడు. 24 గంటలు ఈ ప్రార్థన సందేశ గీతిక ప్రసార మవుతూనే ఉంది. దీనిని స్వరపరచినది రాఘవరావే. ఆ తరువాత మహాత్మాగాంధీ సంస్మరణ నివాళిగా ఇది సంప్రదాయ నిబద్ధమైంది. 1950 ప్రాంతాలలో సర్దార్ పటేల్ కొద్ది రోజులు తీవ్ర అనారోగ్యంతో బాధ పడుతుండేవారు. అప్పుడు వరసగా కొన్ని రోజులు తనను సంగీతంతో సేదదీర్చ వలసిందని పటేల్ విజయ రాఘవరావును కోరారు. సాయంకాలం ఒక గంట విజయ రాఘవరావు, ఉస్తాద్ అల్లారాఖా తబలా వాద్య సహకారంతో పటేల్ మనస్సును స్వస్థ పరచేవారు, రంజింప జేసేవారు.అమెరికాలో వాషింగ్టన్, డి.సి.లో 'కార్నెజీ హాల్' అని అత్యంత ప్రతిష్ఠాత్మకమైన సభా భవనం ఉంది. ప్రపంచ ప్రసిద్ధులైన కళాకారుల గాన సభలు అక్కడ సంగీత కచేరీ నిర్వహించడం జీవిత సాఫల్యంగా భావిస్తారు. విజయ రాఘవరావు కార్నెజీ హాల్‌లో వారి ఆహ్వానంపై వేణునాదం విన్పించారు. అమెరికాలో జార్జియా రాష్ట్రంలో భారతీయ సంగీతం, సంస్కృతి, జ్ఞాన సాధన, చింతన ధారలను ప్రచారం చేసే ఒక పత్రిక వెలువడుతున్నది. ముఖ్యంగా ప్రవాస భారతీయులను ఉద్దేశించి కార్యక్రమ నిర్వహణ విశేషాలను ప్రకటిస్తుంది ఈ పత్రిక. పన్నెండేళ్ళ కిందట 'అట్లాంటా' నగరంలో 'ఇండియన్ క్లాసికల్ మ్యూజిక్ సొసైటీ ఆఫ్ గ్రేటర్ అట్లాంటా అనే సాంస్కృతిక సంస్థ విజయ రాఘవరావు సంగీత కచేరీ ఏర్పాటు చేసింది. ఆయన గొప్ప నర్తకుడు కూడా. దేశవిదేశాలలో అనేక నృత్యప్రదర్శన లిచ్చాడు. పసిపిల్లల వంటి పరమ ఉల్లాస ప్రవృత్తి ఆయనది. సోనీ కంపెనీ వాళ్ళు విజయ రాఘవరావు హంసధ్వని గంటన్నరసేపు ఆలపించగా రికార్డు చేశారు. 'భువన్ షోమ్' కూడా నాకు వారు ప్రదర్శించి చూపారు. ఏల్చూరి విజయ రాఘవరావు ఇంగ్లీషులో, తెలుగులో కవిత్వం రాశారు, కథలు రాశారు. 1991 జనవరి- ఫిబ్రవరి ఇండియన్ లిటరేచర్ (సాహిత్య అకాడమి)లో ఆయన సాహిత్య ప్రస్థాన వ్యాసం ప్రచురితం. అందులో సంగీత సాహిత్యాలలో ఆయన ప్రజ్ఞ, హదయ వైశాల్యం ఎంతో గొప్పగా ఆవిష్కృతమైనాయి. ఆయనకు 1970 లో భారత ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక అవార్డు అయిన పద్మశ్రీ వచ్చింది. 1982 లో సంగీత నాటక అకాడమీ అవార్డు లభించింది. జాతీయ అంతర్జాతీయ స్వర్ణ పతక సమ్మానితుడు గా సంగీత ప్రపంచంలో నిలిచిపోయాడు.


# నవయుగ వైతాళికుడు గురజాడ

నవీన యుగపు వైతాళికుడు, మహాకవి, తెలుగు జాతికి భాష, సాహిత్య రంగంలో అత్యాధునిక, అభ్యుదయ మార్గాన్ని చూపించిన మహా మనీషి గురజాడ అప్పా రావు. దేశమంటే మట్టికాదోయ్, దేశమంటే మనుషులోయ్...అన్న అద్భుత గీతం దేశభక్తిని పెంచినా, 'కన్యాశుల్కం"నాటకం ద్వారా సమాజంలో చిన్నతనపు చేష్టలను ప్రజల ముందుంచినా అది గుర జాడకే చెల్లింది. ఆయన అత్యంత ఆధునికునిగా, రచనలు అన్నిం టిలో పాత బూజును దులిపి, కొత్తదనం అందించే యత్నమే జరిగింది. గురజాడ తన రచనల ద్వారా సాంఘిక పరివర్తనకు ప్రయత్నించిన మహాకవి, తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేసిన గొప్ప సాహితీ కారులలో ఒకరు, హేతువాది. 19 వ శతాబ్దంలోను, 20 వ శతాబ్ది మొదటి దశకం లోనూ ప్రజలందరికీ అర్థమయ్యే జీవ భాషలో చేసిన రచనలు ఈనాటికీ ప్రజల మన్ననలను పొందు తున్నాయి. "అభ్యుదయ కవితా పితామహుడు" అని బిరుదు పొందిన అప్పారావు, తెలుగు సాహిత్యంలో వాడుక భాష ఒరవడికి కృషి చేసిన వారిలో ముఖ్యుడు. అతనుకు "కవి శేఖర" అనే బిరుదు కూడా ఉంది. గుర జాడ అప్పారావు విశాఖ జిల్లా, రాయవరం (ఎలమంచిలి) లో, మేనమామ ఇంట్లో 1862 సెప్టెంబరు 21న, వెంకట రామ దాసు, కౌసల్యమ్మ దంపతులకు జన్మించారు. గురజాడ అప్పారావు కుటుంబం వారి తాతల కాలంలో కృష్ణా జిల్లా గురజాడ గ్రామం నుండి విశాఖ మండలానికి వలస వచ్చింది. అప్పారావు తండ్రి విజయనగరం సంస్థానంలో పేష్కారుగా, రెవిన్యూ సూపర్వైజరు గాను, ఖిలేదారు గానూ పని చేసారు. తన పదవ ఏట వరకు అప్పారావు చీపురుపల్లిలో చదువు కున్నారు. తర్వాత తండ్రి మరణిం చడంతో, విజయ నగరానికి వెళ్ళారు. ఇక్కడ చాల పేదరికంలో వారాలు చేసుకుంటూ చదువు కొన సాగించారు. ఈ సమయంలో అప్పటి ఎమ్.ఆర్.కాలేజి ప్రిన్సిపాల్ చంద్రశేఖర శాస్త్రి చేరదీసి ఉండ డానికి చోటిచ్చారు. 1882లో మెట్రిక్యులేషను పూర్తిచేసి, తర్వాత 1884లో ఎఫ్. ఎ చేసారు. ఇదే సంవత్సరంలో ఏం.ఆర్. హైస్కూలులో టీచరుగా చేరారు. విజయ నగరంలో బి.ఏ చదువు తున్నపుడు వాడుక భాషా ఉద్యమ నాయకుడు గిడుగు రామమూర్తి ఆయనకు సహాధ్యాయి. వారిద్దరూ ప్రాణ స్నేహితులు. 1885లో అప్పా రావు అప్పల నరసమ్మను వివాహం చేసుకున్నారు. ముగ్గురు సంతానం – ఇద్దరు కుమార్తెలూ, ఒక కుమారుడు కలిగారు. అప్పటి కళింగ రాజ్యంగా పేరుపొందిన విజయ నగరంలోనే అప్పారావు నివసించారు. విజయనగర సంస్థాన పూసపాటి గజపతి రాజులతో అతనుకు మంచి సంబంధాలు ఉండేవి. 1887లో విజయనగరం కాంగ్రెస్ పార్టీ సమావేశంలో అతను మొదట ప్రసంగించారు. ఇదే సమయంలో సాంఘిక సేవకై విశాఖ వాలంటరీ సర్వీసులో చేరారు. 1889లో ఆనంద గజపతి డిబేటింగ్ క్లబ్బుకు ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఇదే సమయంలో తమ్ముడు శ్యామలరావుతో కలిసి ఆంగ్లంలో పద్యాలు రాసారు. వీరు రాసిన ఆంగ్ల పద్యం సారంగధర, ఇండియన్ లీషర్ అవర్లో చదివి నప్పుడు అందరూ మెచ్చు కున్నారు. అప్పుడే కలకత్తాలో ఉన్న రీస్ అండ్ రోయిట్ ప్రచురణకర్త శ్రీ శంభుచంద్ర ముఖర్జీ విని, అప్పా రావును తెలుగులో రచన చేయడానికి ప్రోత్సహించారు. ఆంగ్లంలో



యెంత గొప్పగా వ్రాసినా అది పర భాషేనని, తన మాతృ భాషలో ఇంకా గొప్పగా వ్రాయగలరని ప్రోత్సహించాడు. ఇండియన్ లీషర్ అవర్ ఎడిటరు గుండుకుర్తి వెంకట రమణయ్య కూడా ప్రోత్సహించాడు. 1891లో విజయనగర సంస్థానంలో సంస్థాన శాసన పరిశోధకునిగా గురజాడ నియామకం పొందారు. 1897లో మహారాజా ఆనంద గజపతి చిన్న వ్యాధితో కాలం మృతి చెందాక, మహారాణి అప్పల కొండమాంబకు వ్యక్తిగత కార్యదర్శిగా, 1884లో మహారాజా కాలేజి వారి పాఠశాలలో ఉపాధ్యాయుడిగా, 1886లో డిప్యూటీ కలెక్టరు ఆఫీసులో హెడ్ క్లర్కుగా, 1887లో కళాశాలలో అధ్యాపకునిగా, 1886లో రాజా వారి ఆస్థానంలో, 1911లో మద్రాసు యూనివర్సిటీ బోర్డ్ ఆఫ్ స్టడీస్‌లో సభ్యునిగా విధులు నిర్వర్తించారు. గిడుగు రామమూర్తితో కలిసి వాడుక భాషా వ్యాప్తికి ఉద్యమించారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కన్యా శుల్కము నాటకాన్ని 1890 ప్రాంతాల్లో పూర్తి వాడుక భాషలో రచించారు. ఆ రోజుల్లో ప్రబలంగా వున్న కన్యా శుల్కము, వేశ్యా వృత్తి వంటి దురాచారాలపై విమర్శ ఈ నాటకానికి కథావస్తువు. 1892లో నాటకపు తొలి ప్రదర్శన జరిగింది. 1897లో కన్యా శుల్కము తొలి కూర్పును మహారాజా ఆనంద గజపతికి అంకితమిచ్చారు. ఇప్పుడు మనకు దొరుకుతున్న కన్యాశు ల్కము రెండవ కూర్పును 1909లో రచించారు. 1892లో గురజాడ కన్యా శుల్కము నాటకాన్ని తొలిసారిగా ప్రదర్శించారు. మొదటి ప్రదర్శనకే ఎంతో పేరు వచ్చింది. దీనితో సాహిత్యంలో వాడుక భాష ప్రయోగానికి ఒక రకంగా నాంది పలికింది. సాంఘిక ఉపయోగంతో పాటు రసజ్ఞుల ఆనందానికి కూడా వాడుక భాష వాడవచ్చని ఈ నాటకం నిరూపించింది. దీని విజయంతో, అప్పారావు ఈ ఆలోచన సరళిని అవలంబించి ఇతర సాహిత్య కర్తలను వెదక సాగారు. ఈ సరళికి అతని చిన్ననాటి స్నేహితుడు చీపురు పల్లిలో తన సహాధ్యాయి అయిన గిడుగు రామమూర్తి ముఖ్యుడు. 20వ శతాబ్ది తొలి నాళ్ళలో జరిగిన వ్యవహారిక భాషోద్యమంలో గురజాడ అప్పారావు గిడుగు రామమూర్తి పంతులుతో కలిసి పోరాటం సలిపారు. వారిద్దరూ కలిసి పత్రికల్లో, సభల్లో, మద్రాసు విశ్వ విద్యాలయంలో గ్రాంథిక భాషా వాదులతో అలసట ఎరగకుండా తల పడ్డారు. గిడుగు వాదనా బలానికి, గురజాడ రచనా శక్తి వ్యావహారిక భాషోద్యమానికి వినియోగ పడ్డాయి. వాడుక భాష ప్రయోగానికి వ్యతిరేకి అయిన కాశీభట్ట బ్రహ్మయ్య శాస్త్రి కూడా ఈ నాటకం సాహితీ విలువలను ప్రశంసించడంతో అప్పారావుకు ఎంతో పేరు వచ్చింది. 1896లో "ప్రకాశిక", అన్న పత్రికను మొదలు పెట్టారు. 1897లో కన్యాశు ల్కాన్ని వావిళ్ళ రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్, మద్రాసు వారు ప్రచురించారు. 1909లో కన్యా శు ల్కం తిరగ రాసారు. 1910లో రాసిన "దేశమును ప్రేమించు మన్నా", అనే దేశభక్తి గీతం ఎంతో ప్రసిద్ధి పొందింది. 1911లో మద్రాసు విశ్వ విద్యాలయం బోర్డు అఫ్ స్టడీస్లో నియమించ బడ్డారు. అదే సంవత్సరంలో, స్నేహితులతో కలిసి ఆంధ్ర సాహిత్య పరిషత్తు ప్రారంభించారు. 1913లో అప్పారావు పదవీ విరమణ చేసారు. అప్పటి నుండి అనా రోగ్యంతో బాధ పడేవారు. ఇదే సమయంలో మద్రాస్ విశ్వ విద్యాలయం వారు "ఫెలో"తో గౌరవించారు. చివరికి, 53 సంవత్సరాల వయసులో 1915 నవంబర్ 30 న గురజాడ మరణించారు. ఆయన రచించిన కన్యాశుల్కం నాడు వీధి వీధినా నాటక రూపంలో మారు మ్రోగిపోయింది. సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబ నేపథ్యంలో పుట్టి పెరిగిన వ్యక్తిగా, స్త్రీల స్థితిపై సహానుభూతిని చూపటం గురజాడకు సహజమైన పరిణామం. అతి బాల్య వివాహాలూ, నిర్బంధ వైధవ్యాలూ, అతి కఠినమైన నైతిక చట్రాలూ, ఆర్థిక పరాధీనతలతో నలిగి పోతున్న ఆ స్త్రీలకు మద్దతుగా నిలవటాన్ని తన ప్రధాన కర్తవ్యంగా స్వీకరించింది ఆయన సాహిత్యం ముఖ్యంగా కన్యా శుల్కం.125 ఏళ్ల తర్వాత కూడా నేటికీ రంగ స్థలానికి వన్నెలు తెస్తూనే ఉంది. 'పుత్తడి బొమ్మ పూర్ణమ్మ' గేయ తరంగం మనుషుల మెదళ్లలో దూరి ఆలోచనలు రేకెత్తించింది. 'దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్' అంటూ కొత్త నిర్వచనమిచ్చిన తేజోమూర్తి... 'మంచి అన్నది మాల అయితే ఆ మాల నేనవుతా' అని అంటరాని తనంపై కత్తిదూసిన మానవతా మూర్తి గురజాడ! ఆయన రచనల్లోని పాత్రలు ఒక్కొక్కటి ఒక్కో సంచలనం. తెలుగు నాట సాహితీ విప్లవ ప్రకంపనలు సృష్టించిన శ్రీశ్రీ అంతటి వారే... 'నా అడుగుజాడ గురజాడ' అన్నారు. "గురజాడ 1915లో చనిపోలేదు. అప్పుడే ఆయన జీవించడం ప్రారంభించారు" – దేవులపల్లి "కృష్ణశాస్త్రి... నాదృష్టిలో కవిత్రయమంటే తిక్కన, వేమన, గురజాడ"! – శ్రీశ్రీ... ప్రాచీన భారతీయ సాహిత్యం నుంచి, పాశ్చాత్య సాహిత్యంతో లోతైన పరిచయం దాకా విస్తరించిన అధ్యయనం గురజాడది. ఫ్రెంచ్ విప్లవాన్నీ, సాహిత్యాన్నీ గురించిన అవగాహన, ఇతర దేశాల్లో జరుగుతున్న ప్రజాస్వామిక రాజకీయోద్యమాల గురించి తెలుసుకోవటమూ ఆయన దృష్టిని విశాలం చేశాయి.

# బెల్లంపల్లి హెడ్ క్వార్టర్స్ ని తనిఖీ నిర్వహించిన అడిషనల్ డీసీపీ అడ్మిన్





**అగ్ని ధార న్యూస్. మందమర్రి. నవంబర్ 29. :** రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్,ఐజి ఆదేశాల మేరకు ఈ రోజు అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి.రాజు రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి బెల్లంపల్లి హెడ్ క్వార్టర్స్ లో సాయుధ ధళ పోలీసుల సమీకరణ కవాతు కి ముఖ్య అతిథి గా హాజరై గౌరవ వదనం స్వీకరించి తరువాత ఆర్మ్ డ్ రిజర్వ్/ సాయుధ దళాలు ఆర్మ్స్ డ్రిల్, ఫుట్ డ్రిల్, సెర్మోనల్ డ్రిల్, డాగ్ స్క్వాడ్ సిబ్బంది ప్రదర్శించిన పరేడ్ పరిశీలించారు.తరువాత సిబ్బంది తో మాట్లాడి సిబ్బంది యొక్క సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది.సిబ్బంది చెప్పిన సమస్యలను మరియు సిబ్బంది అడిగిన పోలీస్ వెల్ఫేర్ లను కూడా త్వరలో పరిష్కారించడం జరుగుతుంది అని తెలిపారు. ఏఆర్ సిబ్బంది ఒక్క ఏఆర్ డ్యూటీనే కాకుండా సివిల్ సిబ్బంది కి సహాయం గా విధులు చేస్తున్నారన్నారు. క్రమశిక్షణతో పనిచేస్తూ ఆ రంగాలకు మంచి పేరు తెస్తున్నారన్నారు. లా అండ్ ఆర్డర్ పోలీసులతో సమానంగా పని చేస్తున్నారన్నారు. ఏమైనా సమస్యలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావలన్నారు. క్రమశిక్షణ తో కష్టపడితేనే జీవితంలో ఉన్నత స్థానం లో ఉంటారన్నారు. అనంతరం బెల్లంపల్లి ఆర్మడ్ హెడ్ క్వార్టర్స్, ఆర్ఐ ఆఫీస్, మోటార్ వెహికల్ ఆఫీస్ రికార్డు లను, బెల్లఫ్ ఆర్మ్స్,ఆర్ఐ స్టోర్,రికార్డ్ లను,బీడీ టీమ్,డాగ్ స్క్వాడ్ ,వాటర్ ప్లాంట్ లను తనిఖీ చేశారు. సిబ్బంది డ్యూటీ ల గురించి అడగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ ఏసిపి సుందర్రావు,ఆర్ఐ వామనుమూర్తి,ఆర్ ఎస్ఐ లు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ గుర్తింపు సంఘం యూనియన్ తో స్ట్రక్చర్ మీటింగ్

**అగ్నిధార న్యూస్. మందమర్రి. నవంబర్ 29. :** మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ అధ్యక్షతన గుర్తింపు సంఘం (ఏఐటియూసి) యూనియన్ తో స్ట్రక్చర్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. సింగరేణి కార్మికుల పలు సమస్యలపై జి.ఎం జి. దేవేందర్ అధ్యక్షతన మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు ఈ రోజు తేదీ: 29.11.2024, నాడు, గుర్తింపు కార్మిక సంఘం (ఏఐటియూసి) మందమర్రి బ్రాంచ్ సెక్రటరీ శైలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్ , ఏఐటీయూ సి నాయకులతో నిర్మాణాత్మక సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశం లో జి.ఎం జి.దేవేందర్ గుర్తింపు సంఘం నాయకులతో మాట్లాడుతూ... సంస్థ అభివృద్ధిలో ఉత్పత్తి ఉత్పాదకత లో కార్మిక సంఘాల పాత్ర చాలా కీలకమైనది అని, సింగరేణి సంస్థ ఉత్పత్తి , ఉత్పాదకత లోనే కాకుండా ఉద్యోగుల సంక్షేమానికి కూడా.. ఎక్కువ ప్రదాన్యతను ఇస్తుంది అని తెలిపారు. అదే విధముగా ఏఐటియూసి గుర్తింపు




సంఘం గాఎన్నిక అయ్యాక జరుగుతున్న మొదటి నిర్మాణాత్మక సమావేశం సందర్భముగా శుభాకాంక్షలు తెలిపారు.ఇప్పటి వరకు ఏవిధముగా ఉత్పత్తి లక్ష్య సాధనలో సహకరించారో ఇక ముందు కూడా సహకరించాలని కోరారు.అదేవిధంగా మందమర్రి ఏరియాలోని, మహిళా ఉద్యోగినిల విషయంలో వారికి సంబంధించిన వసతులను పూర్తిస్థాయిలో అందించడానికి తగు జాగ్రత్తలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో మందమర్రి ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ దాగం మల్లేష్, కేకే గ్రూప్ ఏజెంట్ రామదాసు, ఎస్కే గ్రూప్ ఏజెంట్ ఎండి అబ్దుల్ ఖాదీర్, పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డీజీఎం ఐఈడి రాజన్న, డివైపిఎం మైత్రేయ బంధు, ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

# రైతు పండుగను విజయవంతం చేయండి



**అగ్ని ధార న్యూస్ (ఆమనగల్లు):** తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు, రైతులకు రైతు పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ, ఈనెల30వ తారీకు శనివారం రోజున మహబూబ్ నగర్ జిల్లాలోని భూత్పూర్ సమీపంలో నిర్వహించే రైతు పండుగ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కల్వకుర్తి ముద్దుబిడ్డ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు మంత్రిమండలి ఎమ్మెల్యే లు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు విచ్చేయుచున్న శుభ సందర్భంగా తలకొండపల్లి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు రైతులు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా ఇట్టి రైతు పండుగ కార్యక్రమంలో పాలు పంచుకోవాలని ఈ సమావేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఇప్పటికే లక్ష 50వేల రూపాయలు, రుణమాఫీ చేయడం జరిగింది. ప్రస్తుతం రెండు లక్షలు అప్పు ఉన్న రైతులకు 30వ తారీకు రోజున రుణమాఫీని ప్రకటించి దాంతోపాటు రైతు భరోసా 7500/- రూపాయలను రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుంది. మొత్తంలో ఇంత పెద్ద అప్పుల నుండి రైతులకు విముక్తి కలిగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ రేపు జరగబోయే రైతు పండుగ ప్రజా పాలన విజయోత్సవ సంబరాలను విజయవంతం చేయగలరని తెలిపారు.

# అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం మహోత్సవం





**అగ్నిధార న్యూస్ సిద్దిపేట జిల్లా (సిద్దిపేట జిల్లా )** జగదేవపూర్ నవంబర్ 29 జగదేవపూర్ మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయంలో కార్తీక మాస శివరాత్రి సందర్భంగా శ్రీ కళ్యాణ వేంకటేశ్వర దేవాలయ ట్రాస్ట్ గౌరవ అధ్యక్షులు అయిత రాములు శ్రీ కళ్యాణ వేంకటేశ్వర ట్రాస్ట్ అధ్యక్షుడు బుద్ధ మహేందర్ ఆధ్వర్యంలో శివపార్వతుల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ కళ్యాణ వెంకటేశ్వర ట్రాస్ట్ సభ్యులు మాట్లాడుతూ కార్తీక మాస శివరాత్రి సందర్భంగా శాంతి కళ్యాణ మహోత్సవం ఉదయాన్నే సామూహిక రుద్రాభిషేకం లక్ష పత్ర పూజ శివపార్వతుల ఉత్సవం బ్రాహ్మణ మంత్రం ఉత్సవఆదరణతో అంగరంగ వైభవంగా నిక్షేపించడం జరిగిందని తెలిపారు. ఉమామహేశ్వర శాంతి కళ్యాణం ప్రతి మూడు సంవత్సరాలకు నుండి నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు పరోక్షంగా ప్రత్యక్షంగా పాల్గొన్న భక్తులకు ఓకే మహేశ్వరుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆశిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సముద్రాల హరినాథ్ మరిపడిగా శేఖర్ సి హెచ్ వెంకటేశం బుద్ధ వెంకటయ్య పేర్ల సత్తయ్య కొండల్ బాల్ రాజు శంకర్ శ్రీనివాస్ బాల్ నారాయణ వెంకటేశం విటలేశం ఆర్యవైశ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి అండగా ఉంటాం



## బీజేపీ నేత గుర్రాల రాంభూపాల్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి పట్టణం ఇందిరానగర్ కాలనీకి చెందిన ఆటో డ్రైవర్ శేఖర్ యాదవ్ ఆకస్మిక మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న స్థానిక బిజెపి నేత గుర్రాల రాంభూపాల్ రెడ్డి వారి కుటుంబానికి అండగా ఉంటానని పిల్లల చదువులకు సహకరిస్తానని భరోసా ఇస్తూ వారి కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు.

ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బండెల రామచంద్రారెడ్డి, పురం శేఖర్ రెడ్డి, నర్సిరెడ్డి,వెంకటేష్ యాదవ్, నరేష్ చారి, సురేందర్, బాబీ దేవ్, దామోదర్, మహేష్, అంజి, శివకృష్ణ,శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జన్మదిన వేడుకలు




## పాల్గొన్న డోకూరి ప్రభాకర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలం వేల్జాల్ గ్రామ కాంగ్రెస్ నాయకులు అజీజ్ పెద్ద కుమారుడు ఆఫ్తాబ్ జన్మదిన వేడుకలు గ్రామంలోని బస్టాండ్ లో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి పాల్గొని ఆఫ్తాబ్ కు శాలువా తో సన్మానం చేసి జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కటింగ్ చేయించడం జరిగింది. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది, గ్రామంలోని అంగన్వాడీ కేంద్రలలో చిన్నారులకు పలకలు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో, గ్రామ మాజి ఎంపీటీసీ. మల్లెకేడి అంబాజీ, మండల కాంగ్రెస్ మైనార్టీల అధ్యక్షులు ఎం.డి. ఆరిఫ్, కాంగ్రెస్ నాయకులు పి అశోక్ బాబు, బి నర్సింలు, ఏ.శ్రీనివాస్ గౌడ్, టి .కృష్ణయ్య గౌడ్ , ఎండి యూసుఫ్, వద్దే రాజు, ఎల్ మల్లేష్, పులిజాల విష్ణు, ఎండి నసీర్, సయ్యద్ గౌస్, ఏం రమేష్, కటికల చెన్నయ్య,ఆర్.ప్రసాద్ ,వి.శివ,వి.అంజి తదితరులు పాల్గొన్నారు.

# చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షుడి నియామకం



**అగ్నిధార న్యూస్, ధర్మసాగర్:**తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కార్యవర్గం లోకి ఉపాధ్యక్షుడిగా గుజ్జపు ప్రసాద్ నియమించబడినట్లు రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ తెలిపారు. ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు గుజ్జపు ప్రసాద్ నుతెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు గా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ ఉత్తర్వులు ఇచ్చారు.ఈ నియామకం తక్షణమే అమలులోకి వస్తుందని తెలిపారు. పద్మశాలి సమాజ సేవలో గుర్రపు ప్రసాద్ ధర్మసాగర్ ప్రాంతానికే పరిమితం కాకుండారాష్ట్ర వ్యాప్తంగా పద్మశాలి జాతిశ్రేయస్సు , చైతన్యం ,ప్రగతి కోసం హక్కుల సాధన కొరకు సేవలు వినియోగించుకోవాలని భావించి ఉపాధ్యక్ష భాధ్యత ను ఇస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ తెలిపారు. గుర్రపు ప్రసాద్ మాట్లాడుతూ..ఈ సామాజిక హోదాతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పద్మశాలి ఉజ్జ్వల భవిష్యత్తు కోసం,చేనేత పరిశ్రమ పరిరక్షణ కోసం, నిరంతరం కృషి చేస్తానని తనను నమ్మి ఉపాధ్యక్ష పదవికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# లగచర్లలో ఫలించిన గిరిజనుల పోరాటం

## మాజీ జెడ్పీటీసీ దశరథ్ నాయక్




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** వికారాబాద్ జిల్లా లగచర్లలో గిరిజనులు పోరాడిన పోరాటానికి ఫలితం లభించిందని కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ అన్నారు. మా భూములు మాకు కావాలని లగచర్ల గిరిజనుల పోరాటానికి రేవంత్ సర్కార్ దిగివచ్చి ఫార్మా కోసం భూసేకరణ రద్దు చేస్తున్నట్టు ప్రకటించిందని తెలిపారు. లగచర్ల, హకీంపేట, పోలేపల్లి గ్రామ ప్రజల పోరాటానికి ఫలితం లభించిందని తెలిపారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటున్న రేవంత్ సర్కార్ తెలంగాణ ప్రజలు త్వరలోనే బుద్ధి చెప్తారని తెలిపారు.

# బాధిత కుటుంబానికి ఎల్వోసి అందచేత.



**అగ్నిధార(రామగిరి మండలం):** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కల్వచర్ల గ్రామానికి చెందిన రొడ్డ శంకర్ అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్ లోని నిమ్స్ లో చికిత్స తీసుకుంటున్నాడు. ఆర్థిక స్తోమత లేక స్థానిక నాయకులు మంత్రి శ్రీధర్ బాబు గారి దృష్టికి తీసుకు వెళ్లడంతో వారు సకాలంలో స్పందించి వైద్య ఖర్చుల కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద సంబంధిత బాధితుడికి రెండు లక్షల 50 వేల ఎల్వోసీ అందించడం జరిగింది. మంత్రి శ్రీధర్ బాబు గారి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ ఎల్వోసి ని అందించడం జరిగింది. సకాలంలో స్పందించిన మంత్రి గారికి బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.



**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం సింగీతం గ్రామంలో సమావేశం ఏర్పాటు చేశారు ఇట్టి సమావేశంలో మాల చలో హైదరాబాద్ పెరేడ్ గ్రౌండ్ లో డిసెంబర్ 1న జరగబోయే మాలల సింహగర్జనకు అందరూ బయలుదేరి మాలల సింహగర్జనను జయప్రదం చేయగలరని వాల్ పోస్టర్ విడుదల చేయడమైనది ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులుగా మోహన్, ఉపాధ్యక్షులు గా అనిల్, మల్లేశం, భానుచెందర్, ప్రధాన కార్యదర్శి సునీల్, కార్యదర్శి ప్రభాకర్,రాజు, కోశాధికారి రాహుల్,అడ్వైజర్స్ సిద్దయ్య,బాలయ్య,నర్సింగ్ రావు,అమృత్ రావ్,వీరేశం, శ్యామ్, ఏన్నుకోవడం జరిగింది, మాల మహానాడు మండల నాయకులు మాల మహానాడు పోస్టరు విడుదల చేయడం జరిగింది

# రామగిరి ఖిల్లాను సందర్శించిన దేవాదాయ శాఖ అధికారులు.

**అగ్నిధార(రామగిరి మండలం) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం రామగిరి ఖిల్లాను పర్యాటక కేంద్రం ఏర్పాటు చేసి అభివృద్ధికి ఐదు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసి వెను వెంటనే మంత్రి ఆదేశానుసారం దేవాదాయ శాఖ అధికారులు ఖిల్లాను సందర్శించి ఇక్కడి కట్టడాలు శ్రీ రామచంద్రుని ఆలయం. ఆంజనేయస్వామి ఆలయలను సందర్శిచారు .అధికారులు సుమారు 4కిలోమీటర్ల మేర నడుచుకుంటూ సర్వే నిర్వహించి క్షేత్రానికి కావాల్సిన సదుపాయాల గురించి వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ ఇంజనీరు సంతోష్ రెడ్డి,స్థపతి వెంకటేశ్వర్లు,ఆలయ పూజారి సత్యనారయణ చార్యులు వారితో పాటు మాజీ జెడ్పిటిసి గంటా వెంకటరమణ రెడ్డి మంథని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్, రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ ముస్త్యాల శ్రీనివాస్, మంథని నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మోత్కూరి అవినాష్ గౌడ్,పన్నూరు గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ గౌడ్,లు పాల్గొన్నారు.



## దీక్షా దివస్ కార్యక్రమంలో రామగిరి బిఆర్ఎస్ నాయకులు.



**అగ్నిధార(రామగిరి మండలం):** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం కేసీఆర్ వల్లే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు అన్నారు.దీక్ష దివస్ సందర్భంగా పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమాల్లో మంథని మాజీ శాసనసభ్యులు పుట్ట మధు పాల్గొన్నారు.మొదటగా అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి,తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు.దీక్షా దివస్ అనేది ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం మలిదశ తెలంగాణ ఉద్యమంలో భాగం. తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్ర సమితి స్థాపకుడు కేసిఆర్ గారు మలిదశ తెలంగాణ ఉద్యమానికి తెరలేపారు. ఇదే తేదీన 2009లో తెలంగాణ వచ్చుడో కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో తెలంగాణ రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించిన రోజు తెలంగాణ ఆకాంక్షకు తెర పడిన రోజు అని తెలియజేశారు.పెద్దపల్లి లో దీక్షా దివస్ ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామగిరి మండల నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ మాలల సింహగర్జన పోస్టర్లు ఆవిష్కరణ.



**అగ్నిధార(రామగిరి మండలం) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండల కేంద్రంలో చలో హైదరాబాద్ “మాలల మహా సింహ గర్జన” కరపత్రం విడుదల చేయడం జరిగింది. రామగిరి మండల కేంద్రం లోని డాక్టర్ “బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు “ఎస్సీ ఉప వర్గీకరణ ను వ్యతిరేకిస్తూ జరుగుతున్న ఈ మాలల ఆత్మీయ మహా సభకు ప్రతి ఒక్క మాల కంకణ బద్ధులై తమ గురుతర భాద్యత ను నిర్వహించేందుకు కలిసికట్టుగా ఉంటాము అని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సాక్షిగా ప్రమాణం చేయించారు.రామగిరి మండలం,కమాన్ పూర్ మండలం మాల నాయకులు కలిసికట్టుగా ప్రమాణం చేస్తూ “మాలల మహా సింహ గర్జన” కర పత్రాన్ని విడుదల చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రామగిరి మండల మాల నాయకులు కాటం సత్యం,ఎరుకల ఓదెలు,రాసురి పెంటయ్య,ఎరుకల మనోహర్,జంజర్ల సంతోష్,రాంనగర్ శంకర్,మాణిక్యం మరియు కమాన్ పూర్ మండల మాల నాయకులు భూపెల్లి మల్లేష్,దాసరి రామస్వామి, దాసరి రాంచందర్, గంట శ్రీనివాస్ మంథని మండల నాయకులు కొవ్వూరి వేణు ప్రసాద్, ఆర్ల జ్ఞాని, జంజర్ల సుదర్శన్, నూకల సురేందర్,రావుల నాగేష్ మరియు పాల్గొన్నారు.

# డీఈవో ఎంఈఓ లపై చర్యలు తీసుకోవాలి

### విద్య అధికారులపై అడిషనల్ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు.

**అగ్నిధార(రామగిరి మండలం):** పెద్దపల్లి జిల్లా డిస్ట్రిక్ట్ ఎడ్యుకేషనల్ అధికారి రామగిరి మండల ఎడ్యుకేషన్ అధికారి పైన అలాగే సెంటీనరీ కాలనీ వాణి సెకండరీ(ప్రైవేటు) పాఠశాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని అడిషనల్ జిల్లా కలెక్టర్ దాసరి వేణుకి ఫిర్యాదు చేశారు.ప్రభుత్వ ఉత్తర్వు జి.ఓ.ఎం.ఎస్.నం.01, 01-01-1994 ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ఫిర్యాదుల పేర్కొన్నారు. కేంద్రం రూపొందించిన విద్యాహక్కు చట్టం 2009 సెక్షన్ 121%జ% ప్రకారం పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయింపులో ఉల్లంఘన జరుగుతుంది అని ఫిర్యాదులు తెలిపారు.సింగరేణి యాజమాన్యం సహకారంతో రామగిరి మండలం సెంటినరీ కాలనీలో నిర్వహించ బడుతున్న వాణి సెకండరీ (ప్రైవేటు)పాఠశాలలో దాదాపు 1000 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఇందులో చాలా వరకు సింగరేణి కార్మికుల పిల్లలు,ప్రభావిత గ్రామల పిల్లలు,పేద పిల్లలు చదువుతున్నారు.ఎస్సి, ఎస్టి లకు ఉచిత విద్య, బిసి,మైనారిటి, వెనుక బడిన తరగతుల వారికి తక్కువ ఫీజులు తీసుకోవాలనే ప్రభుత్వ నిబందన ఉన్నప్పటికీ విధ్యాసంస్థ యాజమాన్యం తమ ఇష్టరాజ్యంగా విధ్యార్థుల తల్లిదండ్రులను దోచుకుంటూ కనీస సౌకర్యాలు కూడా కల్పించడం లేదు. ఉపాద్యాయ, ఉపాధ్యాయునీలకు కనీస వేతనాలు ఇవ్వడం లేదు పి.ఫ కటింగ్ కూడా లేదు. ఇట్టి పలు మార్లు సింగరేణి యాజవ ాన్యానికి ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు.విద్యార్థిని విద్యార్థులకు కనీస సౌకర్యాలు టాయిలెట్స్, యురినల్స్ సంఖ్యకు అనుగుణంగా ఏర్పాటు చేయక పోవడంతో బాలికలు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇబ్బంది పడుతున్నారు అన్నారు. ఒక్కో గదిలో పరిమితికి మించి విద్యార్థులను కూర్చో బెడుతున్నారు. విద్యార్థులకు ఫిజికల్ డెవలప్మెంట్ కోర్స్ సంబంధిత సామగ్రి లేకపోవడం శిక్షణ ఇవ్వకపోవడం.




విద్యార్థులు సైకిళ్ళు పెట్టుకోడానికి షెడ్ ఏర్పాటు చేయకపోవడం.స్కూల్ చుట్టూ ప్రహరి గోడ నిర్మించక పోవడం వలన ఆకతాయిల ఆగడాలకు అంతు లేకుండా పోతుందిఅన్నారు. పాఠశాల ప్రాంగణం నందు విద్యుత్తు దీపాలు లేకపోవడం.వాణి స్కూల్ యాజమాన్యం బుక్స్ పేరిట యాజమాన్యం వారే ఎక్కువ ధరకు బుక్స్ అమ్ముతూ తల్లితండ్రుల దగ్గర ప్రతి సంవత్సరం 10 నుండి 15 లక్షల వరకు లాభాలు గటిస్తున్నారు. డి.ఈ.ఓ పెద్దపల్లి ఎమ్.ఈ.ఓ రామగిరి ఫిర్యాదు చేసినా ఎటువంటి ఫలితం లేదు. 1000 మంది విద్యార్థుల బంగారు భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వెంటనే డి.ఈ.ఓ పెద్దపల్లి ఎమ్.ఈ.ఓ రామగిరి పై చర్యలు తీసుకొని ప్రభుత్వ నిబందనలను ఉల్లంగిస్తున్న స్కూల్ యొక్క అనుమతి పత్రాన్ని రద్దు చేయాలని బిజెపి రామగిరి మండల అద్యక్షులు మోలుమూరి శ్రీనివాస్,బిజెపి సీనియర్ నాయకులు మేరుగు శ్రీకాంత్ ఫిర్యాదులు తెలిపారు.

## రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం..!



### కమాన్ పూర్ పీఏసీఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కర్ రావు

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** రైతుల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని కమాన్పూర్ పిఏసిఎస్ చైర్మన్ ఇనగంటి భాస్కరరావు అన్నారు. కమాన్పూర్ మండల కేంద్రంలోని పిఏసిఎస్ కార్యాలయం ముందు శుక్రవారం పలువురు బోనస్ పొందిన రైతులతో కలిసి రైతు పండుగ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీలను ఆచరణలో అమలు చేస్తూ రైతుల మన్ననలు పొందుతుందన్నారు. ఇప్పటికే దాదాపు 80% మందికి రైతులకు రుణమాఫీ జరగగా త్వరలో మిగిలిన 20 శాతం మంది రైతులకు రుణమాఫీ చేసే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. సన్న రకాల ధాన్యాలకు క్వింటాలుకు రూ, 500 చొప్పున బోనస్ రైతులకు అందజేస్తూ వారికి అదనపు ఆదాయాన్ని సమకూరస్తుందన్నారు. రైతులకే కాకుండా కౌలు రైతులకు కూడ బోనస్ అందజేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరతో పాటు అదనంగా అందజేస్తున్న బోనస్ తో రైతులు ఆనంద పరవశం చెందుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సీ. ఈ. వో తిమ్మరాజు సంతోష్, బోనస్ పొందిన రైతులు, కౌలు రైతులు పాల్గొన్నారు.

## రైతు పండుగ సంబురాలను విజయవంతం చేయండి..!




### ఏఎంసీ కార్యదర్శి ఈర్ల సురేందర్

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** ఈ నెల 28,29,30 తేదీలల్లో రాష్ట్ర ప్రభుత్వం ఏడాది పాలన సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా ఏమిస్తాపూర్ లో రైతు పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఈ నెల 30 న జరిగే కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి హాజరావుతున్నాడని రైతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కమాన్ పూర్ ఏఎంసీ కార్యదర్శి ఈర్ల సురేందర్ కోరారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కమాన్ పూర్ మార్కెట్ కమిటీ పరిధిలో కమాన్ పూర్, రామగిరి, ముత్తారం మండలాలు ఉన్నాయన్నారు. వీటిలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాలకు దాన్యం విక్రాయించడానికి అవసరమైన యంత్ర పరికరాలు అందజేయడం జరిగిందన్నారు. దాన్యం విక్రయాల్లో రైతులకు సమస్యలు లేకుండా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతు పండుగ సంబురాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇప్పటికే రైతు పండుగ ప్రచారంలో భాగంగా మూడు మండలాల్లో గల ప్రధాన కూడల్లో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశామని, అలాగే పత్తి కొనుగోళ్లకు రైతులకు మద్దతు ధర లభించేలా గొల్లపల్లి జీన్నింగ్ మిల్లులో సీసీఐ ద్వారా మద్దతూ ధరతో కొనుగోళ్లు చేయడం జరుగుతుందాన్నారు. దళారులకు దాన్యం, పత్తి విక్రాయించి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లో విక్రాయించాలని వాల్ పోస్టర్లు, కర పత్రాల ద్వారా ప్రచారం నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. రైతు పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

## కర్ణవేదన కార్యక్రమానికి హాజరైన మాజీ పీఏసీ ఎస్ చైర్మన్ బాద్రపు మల్లేష్..!



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** కమాన్పూర్ మండలంలోని రొంపికుంట గ్రామంలో శుక్రవారం కొయ్యడ అపర్ణ - నాగరాజు దంపతుల కుమార్తె హనీ శ్రీ కర్ణ వేదినం జరిగింది. ఈ కార్యక్రమానికి కమాన్పూర్ పిఎసిఎస్ మాజీ చైర్మన్ భాద్రపు మల్లేష్ పటేల్ హాజరై చిన్నారి “హనీ శ్రీ” ని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రొంపికుంట గ్రామానికి చెందిన వివిధ రాజకీయ పార్టీలకు చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా సాగుతున్న కంప్యూటరీకరణ

**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/గండీడ్:** మండలంలోని శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, మరియు కుల సర్వేలో భాగంగా మహమ్మదాబాద్ మండలంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో గండీడ్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సర్వే దరఖాస్తుల ను కంప్యూటర్ లో అప్లోడ్ చేస్తున్న ఎన్యుమరేటర్స్ బోరు కృష్ణయ్య , మహేందర్, వేపూరి శ్రీనివాస్, మహమ్మదాబాద్ మండల కేంద్రంలో కంప్యూటర్ ఎన్యుమరేటర్స్ కొంతమంది యాదయ్య, సాయన్న తదితరులు

# పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలి

### రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఏర్పాటు చేసిన ఇరిగేషన్ రివ్యూ మీటింగ్ లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి,ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొనడం జరిగింది. ఇరిగేషన్ రివ్యూ మీటింగ్ లో డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ,కల్వకుర్తి ఎత్తిపోతల ప్రాజెక్ట్ ,కోయిల్ సాగర్ , జూరాల, రామన్ పాడ్ , సరళ సాగర్, నెట్టెంపాడు ,భీమా, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుల గురించి మాట్లాడి పెండింగ్ ఉన్న ప్రాజెక్టులను త్వరగా పూర్తిచేసి రైతులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం చోరవ తీసుకోవాలని మంత్రి కి విన్నవించారు. అలాగే మరీ ముఖ్యంగా వనపర్తి నియోజకవర్గానికి రైతులకు సాగు నీరు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మంత్రి ని కోరడం జరిగింది. దానికి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి సానుకూలంగా స్పందించి అధికారుల నుంచి పెండింగ్ లో ఉన్న ప్రాజెక్ట్ రిపోర్ట్ లను పరిశీలించి త్వరగా సమస్య లను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది



# ముర్మూర్ కస్తూరి భా హాస్టల్ కు ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

### వంట గదులను తిరుగుతూ , వండిన వంటలను పరిశీలించిన ఎమ్మెల్యే

### విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

### రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** ఇటీవల తెలంగాణ రాష్ట్రం లో కొద్దీ మద్ది కుట్రదారుల వలన జరుగుతున్న ఘటనల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు రామగుండం నియోజకవర్గంలో ఉన్న వివిధ హాస్టళ్లలో జరగకుండా, ముందుస్తు చర్యలు చేపట్టారు ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్. ఈ సందర్భంగా ముర్మూర్ కస్తూరి భా హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి , విద్యార్థులకు అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయులకు , హాస్టళ్లలో వంటలు చేస్తున్న సిబ్బందికి తగు సూచనలను చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులను కన్నబిడ్డల్లా చూడాలని, పరిశుభ్రమైన వాతావరణంలో పౌష్టికాహారం అందించాలని . కస్తూరి భా హెచ్ ఓ డి కి ఆదేశించారువిద్యార్థుల కోసం అనేక సానుకూల నిర్ణయాలను తీసుకుంటున్నప్పటికీ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలని ఎమ్మెల్యే తెలిపారు

రాష్ట్రంలో కొన్ని గురుకులాల్లో వరుస ఘటనల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం వారిపై చర్యలు చేపట్టారని, గురుకులాలు, ప్రభుత్వ హాస్టళ్లు, అంగన్?వాడీలు, ఆసుపత్రుల్లో ఫుడ్ పాయిజన్ ఘటనలపై ఫుడ్‌సేఫ్టీ కమిటీని ఏర్పాటు చేశారని. ఫుడ్ సేఫ్టీ కమిషనర్, ఘటన జరిగిన శాఖ అధిపతి లేదా అదనపు డైరెక్టర్, ఆ శాఖ జిల్లా అధికారులను టాస్క్?ఫోర్స్?లో సభ్యులుగా ప్రభుత్వం నియమించింది అని తెలిపారు. ఆహారం కల్తీ జరిగినప్పుడు తనిఖీ చేసి, కారణాలతో పాటు బాధ్యులను గుర్తించి ఈ కమిటీ నివేదిక ఇవ్వాలని సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారని అన్నారు.ప్రతీ విద్యా సంస్థలో హెడ్ మాస్టర్, ఇద్దరు సిబ్బందితో ఫుడ్?సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ సీఎస్, కు ఆదేశించారని గుర్తు చేశారు ఈ కమిటీ వంటగదిలో పరిశుభ్రత పరిశీలించిన తర్వాతే వంట చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొందని. వంట పూర్తయ్యాక ఫుడ్ సేఫ్టీ అధికారులు తిని పరిశీలించిన తర్వాతనే విద్యార్థులకు వడ్డించాలని స్పష్టం చేసిందన్నారు. మండల, డివిజన్, జిల్లా స్థాయి అధికారులను పర్యవేక్షకులుగా నియమించాలని కలెక్టర్లను సీఎస్ ఆదేశించారని. పర్యవేక్షకులు కూడా పిల్లలకు భోజనం పెట్టే ముందు, వంటగదిని తనిఖీ చేసి, భోజనం రుచి చూడాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారుఈ కార్యక్రమంలో అంతర్గం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

# అయ్యప్ప స్వామి పడి పూజ , స్వాములకు భిక్ష

### ప్రభుత్వ విప్పు లక్ష్మణ్ కుమార్

**అగ్నిదారన్యూస్:ఎండపల్లి :** జగిత్యాల జిల్లా లిధర్మపురి పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయ 18 వ వార్షికోత్సవం శుక్రవారం రోజున నిర్వహించిన స్వామి వారి పడి పూజ1 కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు,అనంతరం విప్ ఆధ్వర్యంలో స్వాములకు ఏర్పాటు చేసిన భిక్ష కార్యక్రమంలో పాల్గొని అయ్యప్ప స్వామి దీక్షపరులకు స్వయంగా భోజనాన్ని వడ్డించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ధర్మపురి పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయ 18వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన పడి పూజలో పాల్గొన్న ందుకు చాలా సంతోషంగా ఉందని, ఆలయాన్ని ఏర్పాటు చేసి నేటికీ 18 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఆలయ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేస్తు, ఆలయానికి సంబం ధించి కమాన్ నిర్మాణం తదితర అంశాలను నా దృష్టికి తీసుకురావడం జరిగింద ని,తప్పకుండా కామాన్ నిర్మాణం మరియు ఆలయ అభివృదికి తన వంతు కృషి ఎల్లప్పుడూ ఉంట ందని,ఆ మణికంఠుడి కరుణ కటాక్షాలు నియోజక వర్గ ప్రజానీకం పైన ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారుఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలు సృజనాత్మకతకు ప్రతీకలు

**అగ్నిదారన్యూస్ :ఎండపల్లి :**గిత్యాల జిల్లా, వెల్గటూర్ మండలంలోని వివిధ రకాల కార్యక్రమాల నిర్వహణతో ప్రభుత్వ పాఠశాలలు సృజనాత్మకతకు ప్రతీకలుగా నిలుస్తున్నాయని మండల విద్యాధికారి బోనగిరి ప్రభాకర్ పేర్కొన్నారు. శుక్రవారం వెల్గటూరు ప్రాథమిక పాఠశాలలో జరిగిన స్వయం పాలనా దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. చిన్నారులు ఉపాధ్యాయులుగా మారి విద్యా బోధన చేయడంలో వారి సృజనాత్మకత బహిర్గతం అయిందని ఆయన పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచి చిన్నారులు అన్ని రంగాల్లో రాణించాలని అభిలషించారు. మధ్యాహ్న భోజన సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బంధెల అనిల్ కుమార్, ఉపాధ్యాయులు గోనె సత్యం, నరేష్ కుమార్, వీరాబత్తిని శ్రీనివాస్, గాజుల రమ్యశ్రీ, శ్రీలత,సిఆర్పి వెంకటేష్ పాల్గొన్నారు.

# మాల సింహగర్జన విజయవంతం చేయాలి..

### మాల మహానాడు ఆఫ్ ఇండియా

### పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ దేవీ లక్ష్మీ నరసయ్య.

**అగ్నిధార న్యూస్,(రామగుండం):** డిసెంబర్ ఒకటో తేదీన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్లో జరిగే మాలల సింహ గర్జనకు గ్రామాల నుండి లక్షలాదిమందిగా తరలివచ్చి విజయవంతం చేయాలని మాల మహానాడు ఆఫ్ ఇండియా పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు డాక్టర్ దేవీ లక్ష్మీ నరసయ్య పిలుపునిచ్చారు. నీ మేరకు శుక్రవారం మాలల సింహ గర్జన సభకు సంబంధించిన గోడప్రతులను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాలలను దోషులుగా చిత్రీకరిస్తున్న అసత్య ప్రచారాన్ని తిప్పి కొట్టడానికి మాలలంతా ఒకే వేదిక మీద ఐక్యతగా ఉండాలని కోరారు. మాల మాల ఉపకులాల భావి తరాలకు నష్టం జరగకుండా ఉండేలా 30% రిజర్వేషన్ కోసం పోరాడాలని కోరారు. రిజర్వేషన్ ఎత్తేసే కుట్ర జరుగుతున్న మనవాదులకు బుద్ధి చెప్పాలని అంతా ఒకే తాటి మీద ఉండి యువకులు మహిళలు మేధావులు ఉద్యోగస్తులు ప్రతి ఒక్కరూ ఒక దీక్షలాగా పనిచేయాలన్నారు... కన్నాల మాల సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు బుట్టి శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో .కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు.. తొగరి తిరుపతి. బుట్టి మీనయ్య.. బుట్టి కృష్ణ ప్రసాద్.. సంబో జి కుమార్.. బుట్టి సాంబశివ మూర్తి.. బుట్టి దామోదర్. బుట్టి కమలాకర్.. శ్రీనివాస్. కనకయ్య. తదితరులు పాల్గొన్నారు..

# మృతుని కుటుంబానికి పరామర్శ

### రెండు వేల రూపాయలు ఆర్థిక సహాయం

**అగ్నిధార న్యూస్,(రామగుండం) :** రామగుండం 23 వ డివిజన్ ఎన్టిపిసి భీమునిపట్నంకు చెందిన గొర్రె రాజు గత సంవత్సరం అనారోగ్యంతో మృతి చెందారు. ఆయనకు భార్య, ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. వారు నిరుపేద కుటుంబం కావడంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నారని తెలిసి శుక్రవారం సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమత ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ తమ సమతా సైనిక దళ్ ఎన్టిపిసి పట్టణ కమిటీ సభ్యులతో మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా గొర్రె రాజు ఫోటోకు పూలు వేసి నివాళు లర్పించారు. మృతుని ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ వారి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా నింపారు.తక్షణ సాయంగా 2000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. రామగుండం పట్టణం కాలుష్యం కోరల్లో చిక్కుకుందని, ఇక్కడి ప్రజలు వాయు కాలుష్యంతో, జల కాలుష్యంతో గుండెపోటు, కిడ్నీ సమస్యలు, పక్షవాతం, క్యాన్సర్ లాంటి రోగాల బారిన పడుతూ చాలామంది చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇక్కడి ప్రజలకు పునరావాసం కల్పించాలని, పేద కుటుంబాలకు అండగా ఉండాలని కోరారు. ఎన్టిపిసి పరిధిలోని నిరుపేద కుటుంబాలకు ఎన్టిపిసి యాజమాన్యం రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న. నాలుగోవ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భరత్ గౌడ్. ఎన్ టి పి సి పట్టణ కమిటీ సభ్యులు దుర్గం లింగయ్య. మాదర వేణి మధు. ముడిమడుగుల సురేష్. జుమ్మిడి అశోక్. చీమల ఆనంద్. చింతల శ్రీనివాస్. నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# ఫుడ్ సేఫ్టీ పై అధికారులు దృష్టి సారించి, విస్తృత తనిఖీలు చేయాలి

### సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్

**అగ్ని ధార న్యూస్, (పెద్దపల్లి):** పాఠశాలల మధ్యాహ్న భోజన పథకం అమలులో, గురుకులాలు, హాస్టళ్లలో విద్యార్థుల ఆహార భద్రతపై తనిఖీ అధికారులు దృష్టి సారించాలని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మోర్షన్ దుర్గం నగేష్ శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కారు ఆధీనంలో నడిచే హాస్టళ్ళు, గురుకులాలలో ఆహార భద్రతను పట్టించుకోకపోవడం వల్ల రాష్ట్రంలో అనేక చోట్ల విద్యార్థులు అస్వస్థతకు గురవుతున్నారని, ఫుడ్ పాయిజన్ వల్ల ఆస్పత్రుల పాలవుతున్నారని ఈ విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ మధ్యకాలంలో నారాయణపేట జిల్లా మాగనూరు బడిలో మధ్యాహ్న భోజనం వికటించి రెండుసార్లు విద్యార్థులు అస్వస్థతకు గురైన విషయంపై పూర్తి విచారణ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అపరిశుభ్ర వాతావరణంలో నాసిరకం పదార్థాలు, పాడైన కూరగాయలతో వంటలు చేయడం వల్లే ఇలాంటి సంఘటనలు ఉద్భవిస్తున్నాయని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. హాస్టళ్ళు, గురుకులాలు, పాఠశాలలో పెట్టే మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన విషయాలపై జిల్లా కలెక్టర్లు తరచుగా తనిఖీ చేయాలనే ప్రభుత్వం ఆదేశాలు ఉన్నప్పటికీ వారు సక్రమంగా తనిఖీ చేయలేకపోవడం వల్లనే ఇలాంటి సమస్యలు వస్తున్నాయని ఆయన అన్నారు. నిజానికి హాస్టల్లు, గురుకులాలలో పెట్టే ఆహారాన్ని వార్డెన్లు, ప్రిన్సిపాల్ లు ముందుగా తిని రుచి చూసిన తరువాతే విద్యార్థులకు వడ్డించాలి అలాగే పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రుచి చూసి విద్యార్థులకు పెట్టించాలి కానీ ఇలాంటి తనిఖీలు ఎక్కడ జరగడం లేదని ఆయన అన్నారు. విద్యార్థులకు నాణ్యత, శుభ్రత లేని ఆహార పదార్థాలను అందిస్తున్న యాజమాన్యాలపై ఆహార భద్రత (ఫుడ్ సేఫ్టీ) అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# వైద్యుల నిర్లక్ష్యంతో బాలింత మృతి నర్సులపై వేటు



**అగ్నిధార న్యూస్మహమ్మదాబాద్/ గండీడ్:** మండల పరిధిలోని ఆశిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గర్భిణీ స్త్రీ రజిత కాన్పు కోసం మహబూబ్ నగర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో బుధవారం చేరారు అదేరోజు రాత్రి బిడ్డకు జన్మనిచ్చిన ఆమె గురువారం ఉదయం చనిపోయారు. వైద్యుల నిర్లక్ష్యంతోనే చనిపోయిందని కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టారు. బాలింత మృతి ఘటనలో ఇద్దరు నర్సులను వైద్య అధికారి సస్పెండ్ చేశారు. విధుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కుటుంబీకులకు న్యాయం చేస్తామని హామీతో ఆందోళన విరమించారు.

# అమ్మ మృతితో అనాధలైన ఐదుగురు చిన్నారులు



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :**వనపర్తి మండలం చిమన గుంటపల్లి గ్రామంలో అమ్మానాన్నల మృతితో ఐదుగురు చిన్నారులు అనాథులైనారు. వనపర్తి జిల్లా చిమనగుంటపల్లి గ్రామంలో సునీత హుస్సేన్ లకు ఇద్దరు కూతుళ్లు, ముగ్గురు కుమారులు ఉన్నారు, గత మూడు సంవత్సరాల క్రితం తండ్రి హుస్సేన్ అనారోగ్యంతో మరణించాడు ఈ ఐదుగురు పిల్లలను తల్లి కూలి పనులు చేస్తూ పోషిస్తూ ఉండేది కొంతకాలంగా తల్లి సునీత అనారోగ్యానికి గురై బుధవారం హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించింది ఆమె మరణంతో పిల్లలు ఐదుగురు అనాధలుగా మారారు, ఈ పిల్లలకు అవ్వ తాత కూడా లేరని ఈ అనాధ పిల్లలను దాతలు ఆదుకోవాలని గ్రామస్తులుకోరినారు.


# అడవిలో అగ్ని ప్రమాదలపై నివారణ అవగాహన కార్యక్రమం




### – డిప్యూటీ రేంజ్ అధికారి ఎన్ రమేష్

**అగ్నిధార న్యూస్ మంథని :**పయనించే సూర్యుడు నవంబర్ 29 మంథని నియోజకవర్గం మంథని మండలం మైదుపల్లి గ్రామంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో అడవిలో అగ్ని ప్రమాదాల నివారణకు గ్రామస్తులకు అవగాహన సదస్సు నిర్వహించారు.అడవి లో పశువుల కాపర్లు గాని , అడవి పక్కన ఉన్నటువంటి రైతు లు గాని అడవి మంటలు ఉన్నట్టు అయితే వాటిని చెట్ల కొమ్మలతో అక్కడే ఉన్నటువంటి మట్టితో దగరలో ఉంటే నీటితో మంటలను అర్పే ఏర్పాటు చేయాలనీ సూచించారు. అలా అయినా తగ్గకుండా ఉంటే మా సిబ్బంది కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఇలా వేసవి కాలంలో ప్రతి ఏటా అగ్ని ప్రమాదం జరగడం వాళ్ళ చెట్లు లేకుండా జీవరాసులకు మేత లేకుండా చాలా నష్టం జరుగుతుందని వివరించారు. అడవి అంటే అధికారులది అని కాదు ప్రజల అందరిది అని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో యన్ రమేష్ డిప్యూటీ రేంజ్ అధికారి మంథని,ఎస్ ప్రదీప్ బీట్ అధికారి గాజులపల్లి,మైదుపల్లి గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

# రైతు పండుగ సంబరాలు




**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/గండీడ్:** గండీడ్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లో శుక్రవారం పిఎసిఎస్ చైర్మన్ జి. లక్ష్మీనారాయణ అధ్యక్షతన ప్రభుత్వం చేపట్టిన రైతు పండుగ సందర్భంగా సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఒక సంవత్సరం పూర్తి కావస్తున్న సందర్భంగా గండీడ్, మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జితేందర్ రెడ్డి, కేఎం. నారాయణ మాట్లాడుతూ మా ప్రభుత్వము చేతల ప్రభుత్వం వరి ధాన్యం కొనుగోలు సన్న వడ్లకు 500 రూపాయలు బోనస్ 2 లక్షల లోపు రైతులకు రుణమాఫీ 2 లక్షల లోపు మిగిలిపోయిన సుమారు 41 వేల రైతులకు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని మిగిలిపోయిన రైతులకు నవంబర్ 30వ తేదీన అమిస్తాపూర్ సభలో సీఎం ఎనముల రేవంత్ రెడ్డి ప్రకటించనున్నారు. డిసెంబర్ మాసంలో రైతు భరోసా ఎకరాకు రూ 7500/– ఇస్తున్నామని తెలిపారు.

పిఎసిఎస్ చైర్మన్ జి. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ వరి ధాన్యాన్ని సహకార సంఘం ద్వారా ప్రభుత్వానికి అమ్ముకోవడం వల్ల రైతులకు మేలు జరుగుతుందని బయట బ్లాక్ మార్కెట్లో అమ్ముకుంటే రైతులు నష్టపోతారని తెలిపారు. ఈరోజు రెండు మండలాల్లోని ఎస్టీ హాస్టల్, కేజీబీవీ స్కూల్ ను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు కమతం విష్ణువర్ధన్ రెడ్డి మాజీ సర్పంచులు పుల్లారెడ్డి బి గోపాల్ మాజీ ఎంపిటిసి బాలయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా దీక్ష దివాస్ వేడుకలు

## మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇవాళ బీఆర్ఎస్ పార్టీ దీక్ష దివాస్ కార్యక్రమం నిర్వహించాలని పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే, ఈ మేరకు ఇవాళ కడ్తాల్ మండలంలోని గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఎగరేశారు. అనంతరం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెసిఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలంగా మారిస్తే నేటి కాంగ్రెస్ పాలనలో రేవంత్ సర్కార్ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించిందని అన్నారు. ఇవాళ రాష్ట్రంలో ఏ వర్గం ప్రజలు సంతోషంగా లేరని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన అతి తక్కువ కాలంలో ఫెయిల్ అయిన సర్కార్ ఏదైనా ఉందంటే అది రేవంత్ సర్కారే అని మండిపడ్డారు. ఇవాళ ఏ వర్గం ప్రజలను అడిగిన మళ్లీ కెసిఆర్ ప్రభుత్వమే కావాలని కోరుకుంటున్నారని తెలిపారు. నాటి ఉద్యమాన్ని దృష్టిలో ఉంచుకొని కేసీఆర్ చేపట్టిన దీక్ష దివాస్ కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర సాధనలో దీక్ష దివాస్ ఎంత ముఖ్య పాత్ర పోషించిందో, నేడు రేవంత్ సర్కార్ ని గద్దె దించేందుకు దీక్ష దివాస్ అంతే ముఖ్యపాత్ర పోషించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో, మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, పిఎసిఎస్ డైరెక్టర్ వెంకటయ్య, మాజీ సర్పంచులు తులసి రామ్ నాయక్, యాదయ్య, హరిచంద్ నాయక్, సులోచన, సాయిలు, శ్వేతాబు నాద్, భాగ్యమ్మ, జంగయ్య, మాజీ ఎంపిటిసిలు మంజుల చంద్రమౌళి, మాజీ డైరెక్టర్ లాయక్ అలీ, నాయకులు గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ, జంగయ్య, లక్ష్మణాచారి, నరసింహ, కృష్ణ, వెంకటేష్ ,వినోద్, మహేష్, శ్రీను, అంజి ,జెడిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ , యాదయ్య, మల్లేష్, పవన్, జంగయ్య ,రమేష్, సురేష్ ,శ్రీకాంత్ ,సాయి, కృష్ణయ్య, పాండు ,రాజు, గణేష్, లింగం, పవన్, వెంకటయ్య, మహేష్, రాజశేఖర్ ,సుమన్ ,జగన్, సక్రు ,గణేష్, మురళి ,భాస్కర్ , నాయకులు తదితరులు పాల్గొన్నారు.




# సిఎం ప్రోగ్రాం సందర్బంగా ముందస్తు చర్యలు

## మీటింగ్, హెలిప్యాడ్, విఐపి జనరల్ పబ్లిక్ పార్కింగ్, రూట్ మార్గాలను పరిశీలించిన సిపి

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** డిసెంబర్ 04న రాష్ట్ర ముఖ్యమంత్రి పెద్దపల్లి జిల్లాకు రానున్నారు. ఈ సందర్భంగా గ్రూప్-4తో పాటుగా వివిధ పరీక్షల ద్వారా రిక్రూట్ అయిన 9వేల మంది అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రలను అందజేయనున్నారు. దానిలో భాగంగా పెద్ద కల్వలలో సీఎం సభ ఏర్పాట్లకు సంబందించి రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి కలెక్టర్ కోయ శ్రీహర్ష తో కలిసి సభ వేదిక ప్రాంతం, స్టేజ్ ఏర్పాటు, హెలిప్యాడ్, విఐపి, జనరల్ పార్కింగ్ స్థలాలు, ఎక్కడ ఎక్కడా బ్యారికేటింగ్ ఏర్పాట్లు, ప్రజలు సభకు వచ్చే మార్గాలను సందర్శించి, పలు ప్రాంతాల నుండి బహిరంగ సభకు వచ్చే వాహనాలకు, ప్రజలకు ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, పర్యటన సజావుగా సాగేలా కట్టుదిట్టమైన ముందస్తు బందోబస్తు చర్యలు చేపట్టాలని అధికారులతో పోలీస్ కమిషన%ఋ%ర్ చర్చించి పోలీస్ అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ జి. కృష్ణ, పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్, సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, ఎస్ఐ లక్ష్మణ్ రావు, మల్లేష్ లు పాల్గొన్నారు.

# భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలకు విద్యార్థులు




**అగ్నిధారన్యూస్ పెద్దపల్లిసుల్తానాబాద్, నవంబర్ 29** పెద్దపల్లి జిల్లాస్థాయి శ్రీమద్ భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలకు ఆరుగురు ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. బుధవారం సుల్తానాబాద్ పట్టణ కేంద్రం ఎస్వీఆర్ గార్డెన్ లో గీతా జయంతి సందర్భంగా విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన శ్రీమద్ భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలకు స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు స్మితిక శ్రీ మూడవ తరగతి, సంజన శ్రీ ఐదవ తరగతి, టి సాయి చరణ్ ఆరవ తరగతి, ఈ. శ్రీ నిత్య ఆరో తరగతి,ఈ. అక్షయ ఎనిమిదో తరగతి, టి. సాహిత్య తొమ్మిదవ తరగతి విద్యార్థులు మండల స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు భగవద్గీత శ్లోకాలను కంఠస్థం చేసినట్లయితే అందులోని సారాంశం జీవితంలో ఎంతో ఉపయోగపడుతుందని, సంస్కృతి,ఇతిహాస విలువలను విద్యార్థులలో పెంపొందించడానికి భగవద్గీత కంఠస్థ పోటీలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల తెలుగు ఉపాధ్యాయురాలు విజయలక్ష్మి, సునీత, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి పర్యటన సభా స్థలి పరిశీలన




## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.

**అగ్ని ధార న్యూస్ పెద్దపల్లి, నవంబర్- 29:** శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష డిసెంబర్ 4న ముఖ్యమంత్రి పాల్గొనే సభా ప్రాంగణం (పెద్ద కల్వల సబ్ స్టేషన్ సమీపంలో) వద్ద జరుగుతున్న ఏర్పాట్లను రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ తో కలిసి పరిశీలించారు.

ముఖ్యమంత్రి సభా స్థలి వద్ద వాహనాల పార్కింగ్ చేసేందుకు ఎంపిక చేసిన స్థలం పరిశీలించి అక్కడ చేయాల్సిన ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటనకు కట్టుదిట్టంగా భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యమంత్రి పాల్గొనే సభలో గ్రూప్ 4, ఇతర వివిధ పోటీ పరీక్షలకు కింద ఎంపికైన 9 వేల మది అభ్యర్థులకు ఉద్యోగ నియామక పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందని, ఈ సభలో రుణమాఫీ జరిగిన రైతులు, పెద్ద సంఖ్యలో మహిళలు, ప్రజలు పాల్గొనే అవకాశం ఉన్నందున అవసరమైన ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి.గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, తహసిల్దార్ రాజ్ కుమార్, ఈఈ ఆర్ %డ%బీ భావ్ సింగ్,ఈఈ పంచాయతీ రాజ్ గిరీష్ బాబు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వయోవృద్ధుల ఉచిత ఫిజియో థెరపీ




## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

## వయోవృద్ధుల ఫిజియో థెరపీ సేవా కేంద్రం పై ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్

**అగ్నిధార న్యూస్,పెద్దపల్లి, నవంబర్-29:**జిల్లా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఉచిత వయోవృద్ధుల ఫిజియో థెరపీ సేవా కేంద్రం ను అవసరమైన ప్రజలు ఉపయోగించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి తనిఖీలో భాగంగా ఉచిత వయోవృద్ధుల ఫిజియో థెరపీ సేవా కేంద్రం ను ప్రత్యేకంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ఆపరేషన్ జరిగిన వారికి, నడుం నొప్పి, మెడ నొప్పి, దీర్ఘకాలిక నొప్పులు బారిన పడిన వారు, పక్షవాతం, వెన్న పూస సమస్యలు, డిస్క్ సమస్యలు ఉన్నవారు ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన వయోవృద్ధుల ఫిజియో థెరపీ సేవా కేంద్రం ను ఉపయోగించుకోవాలని అన్నారు. ఫిజియోథెరపీ సేవలు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నాయని అవసరమైన వారు తప్పనిసరిగా వినియోగించుకోవాలని అనవసరంగా ప్రైవేటు ఆసుపత్రులలో డబ్బులు వృధా చేసుకోవద్దని కలెక్టర్ తెలిపారు. ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట ఆర్.ఎం.ఓ రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గోన్నారు.

# జాతీయ రహదారి పనులు ప్రారంభం

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.




**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి , నవంబర్-29:**వరంగల్ -మంచిర్యాల జాతీయ రహదారి ఎన్.హెచ్ 163 జీ నిర్మాణానికి సేకరించిన భూములలో జాతీయ రహదారుల అధారిటీ ట్రెంచ్ కటింగ్ పనులు ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంచిర్యాల-వరంగల్ -ఖమ్మం జిల్లాలను కలిపే 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే సేకరించిన భూమిని జాతీయ రహదారుల అథారిటీ అప్పగించామని, మంథని మండలం కన్నాల, కందులపల్లి గ్రామాలలో ట్రెంచ్ కటింగ్ పనులను జాతీయ రహదారుల అధారిటీ నేడు ప్రారంభించిందని, జాతీయ రహదారి నిర్మాణ పనులు సకాలంలో పూర్తి అయ్యేలా జిల్లా యంత్రాంగం తరపు నుంచి పూర్తి సహకారం అందిస్తామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు

# ములుగులో కొత్త మండలం

**వరంగల్ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ములుగు జిల్లాలోని మల్లంపల్లిని ప్రత్యేక మండలంగా ప్రకటిస్తూ జీవో 125ను గురువారం సాయంత్రం విడుదల చేసింది. మల్లంపల్లి, రాంచంద్రాపూర్ రెవెన్యూ గ్రామాలతో పాటు వాటి పరిధిలోని గ్రామ పంచాయతీలను కలిపి ప్రత్యేక మండలంగా ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు వెలువరించింది. దీంతో ఎన్నో ఏళ్లుగా మల్లంపల్లి ప్రజలు చేస్తున్న పోరాటానికి తెరపడినట్లైంది. రాష్ట్ర ప్రభుత్వం 2016 లో జిల్లాల పునర్విభజన చేపట్టి.. ఉమ్మడి వరంగల్ ను ఐదు జిల్లాలుగా విభజించింది. దీంతో ములుగు ను కూడా జిల్లా కేంద్రంగా చేయడంతో పాటు మల్లంపల్లిని ప్రత్యేక మండల కేంద్రంగా ప్రకటించాలని అప్పట్లో పోరాటాలు జరిగాయి. దీంతో 2019 ఫిబ్రవరి నెలలో ములుగును జిల్లాగా ప్రకటిస్తూ అప్పటి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కానీ మల్లంపల్లి ప్రత్యేక మండల డిమాండ్ మాత్రం అలాగే పెండింగ్ లో పడిపోయింది. ఈ క్రమంలో 2023 అసెంబ్లీ ఎన్నికలకు ముందు గత బీఆర్ఎస్ ప్రభుత్వం మల్లంపల్లిని మండలంగా ఏర్పాటు చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేసింది. కానీ వివిధ కారణాల వల్ల ఆ ప్రక్రియ తెరమరుగైంది. ఇదిలా ఉంటే అసెంబ్లీ ఎన్నికల సమయంలో స్థానిక ఎమ్మెల్యేగా ఉన్న సీతక్క స్పష్టమైన హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మల్లంపల్లి మండల ఏర్పాటు పై స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఈ మేరకు గురువారం ప్రభుత్వం మల్లంపల్లి ని ప్రత్యేక మండలంగా ప్రకటిస్తూ 125జీవో విడుదల చేశారు. ములుగును జిల్లాగా ప్రకటించిన సమయంలో ములుగు, వెంకటాపూర్, గోవిందరావుపేట, తాడ్వాయి, ఏటూరు నాగారం, మంగపేట మండలాలతో పాటు నూతనంగా ఏర్పాటైన కన్నాయిగూడెం, ఖమ్మం జిల్లాలోని వాజేడు, వెంకటాపురం మండలాలను కలుపుతూ మొత్తం 9 మండలాలతో ములుగు జిల్లాను ఏర్పాటు చేశారు. గురువారం ప్రభుత్వం వెలువరించిన ఉత్తర్వులతో మల్లంపల్లి జిల్లాలో పదో మండలంగా అవతరించింది.




Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com